


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 21-12-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 89 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## డైనమిక్ సీఎం జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



జననేత, ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో పలువురు మంత్రులు సీఎం జగన్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు. వీరిలో మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, కొడాలి నాని, పేర్ని నాని, అనిల్‌కుమార్ యాదవ్, తదితరులు

## వైఎస్సార్ నేతన్న నేస్తం ప్రారంభించనున్న సీఎం జగన్

అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం అనంతపురం జిల్లా ధర్మవరంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. చేతి వృత్తులకు చేయూతనిచ్చేందుకు అమలు చేస్తున్న ఈ పథకానికి ధర్మవరం నుంచే శ్రీకారం చుట్టారు. చేనేత మగ్గం ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రూ.24,000 అందించనుంది. కాగా వైఎస్సార్ నేతన్న నేస్తం పథకానికి జిల్లాలో 27,481మంది ఎంపిక అయ్యారు.




## సీఎం వైఎస్ జగన్‌తో జీఎన్ రావు కమిటీ సమావేశం

### రాజధానిపై నివేదిక ఇచ్చిన జీఎన్ రావు కమిటీ



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో జీఎన్ రావు కమిటీ శుక్రవారం సమావేశమైంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ నిపుణుల కమిటీ సభ్యులు రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణపై నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు తాము సందర్శించిన ప్రాంతాలు, అధ్యయనం చేసిన అంశాలను కమిటీ సభ్యులు నివేదిక ద్వారా సీఎంకు నివేదించారు. ఈ సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు నిపుణుల కమిటీ కన్వీనర్ జీఎన్ రావు, సెక్రటరీ చల్లా విజయ్ మోహన్, సభ్యులు డాక్టర్ అంజలి మోహన్, కె.టి.రవీంద్రన్, డాక్టర్ మహావీర్, డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.సెప్టెంబర్ 13న ఈ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా ఈ నెల 27న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కానుంది. కేబినెట్ భేటీలో కమిటీ నివేదికపై చర్చ జరగనున్నట్లు సమాచారం.

**జీఎన్ రావు కమిటీ సిఫార్సులు**

ప్రజాభిప్రాయం మేరకే తమ నివేదిక ఉంటుందని జీఎన్ రావు కమిటీ స్పష్టం చేసింది. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సభ్యులు శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తుది నివేదిక

తరువాయి 2లో..




## హైందవ ధర్మ పరిరక్షణకోసం ధర్మ పోరాటాలు చేసిన ఏకైక పీఠం శారదాపీఠం

- పీఠానికి రాజకీయ రంగులు పులమొద్దు
- విశాఖ శ్రీ శారదాపీఠంపై విమర్శలకు ఖండన
- ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి

విశాఖ సిటీః పరమ పవిత్రమైె పుణ్యక్షేత్రాలకు నిలయమైన విశాఖ శ్రీ శారదాపీఠం పట్ల శుక్రవారం శారదా పీఠాన్ని విమర్శిస్తూ ప్రచురించిన వార్తలను శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖ శ్రీ శారదాపీఠం నిరంతరం లోకకళ్యాణాన్ని కాంక్షిస్తుందని, హైందవ ధర్మపరిరక్షణ కోసం అవసరమైతే పోరాటాలకైనా సిద్ధమయ్యే ఏకైక పీఠం విశాఖ శ్రీ శారదాపీఠం అని

తరువాయి 2లో..



## ఏడుగురు నేవీ అధికారుల అరెస్ట్

వైజాగ్: విశాఖ కేంద్రంగా తీరప్రాంతానికి సంబంధించిన రహస్యాలను పాకిస్తాన్‌కు చేరవేస్తున్న ఏడుగురు నేవీ అధికారులను సెంట్రల్ ఇంటెలిజెన్స్ అధికారులు అరెస్ట్ చేశారు. కేంద్ర నిఘా వర్గాలు, ఏపీ ఇంటెలిజెన్స్ అధికారుల ఆధ్వర్యంలో ఆపరేషన్ డాల్ఫిన్ నోస్ నిర్వహించారు. ఓ హవాలా బ్రోకర్‌ను కూడా అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వీరందరినీ వేర్వేరు ప్రాంతాల్లో అరెస్ట్ చేసి, ఎఫ్ఐఆర్ నమోదు చేసి విజయవాడ ఎన్ఐఏ కోర్టులో హాజరు పరిచారు. వీరికి న్యాయస్థానం జనవరి 3వ తేదీవరకూ రిమాండ్ విధించింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సొంతింటి కల క్రెడాయ్‌తోనే సాకారం

## 'రియల్' రంగంలో విశాఖకు ప్రథమ స్థానం

## వికేంద్రీకరణతో రియల్ వ్యాపారం మరింత విస్తృతం

## ప్రపంచస్థాయి నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు కృషి

## ప్రాపర్టీషోను ప్రారంభించిన మంత్రి అవంతి, ఎంపీ ఎంవివి



క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో 2019 పేరుతో ఏర్పాటు చేసిన ప్రాపర్టీషోలో ప్రముఖ రియల్ వ్యాపార సంస్థ అయిన సిరి వేంకటేశ్వర డెవలపర్స్ స్టాల్స్‌ను వీఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ ప్రారంభించారు. చిత్రంలో సిరి వేంకటేశ్వర డెవలపర్స్ వైస్ చైర్మన్ సిహెచ్.ఎస్‌విఆర్‌కె రాజు (వాసు) మరియు సిబ్బంది.




విశాఖ సిటీః దేశంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరంతో పాటు విఎంఆర్‌డిఎ పరిధిలోని, ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్న అన్ని ప్రాంతాలలో 'రియల్' వ్యాపారం సంతోషదాయకంగా జరుగుతోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ తెలియజేశారు. విశాఖ వేదికగా సాగరతీరంలోని గాదిరాజు కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన క్రెడయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో 2019 స్థిరాస్తుల ప్రదర్శనను మంత్రి అవంతి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అవంతి మాట్లాడుతూ రియల్ రంగంలో విశాఖ ప్రథమ స్థానంలో నిలిచిందనడంలో సందేహం లేదని పేర్కొన్నారు. పారిశ్రామికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరంలో రియల్ వ్యాపారానికి మంచి డిమాండ్ ఉన్నదని మంత్రి పేర్కొన్నారు.

విశాఖకు గల సుందర సాగరతీరం, పర్యాటక ప్రాంతాలు మంచి పేరును తెచ్చిపెట్టాయి. దీనికి తోడు మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విశాఖను అభివృద్ధి చేయడంలో భాగంగా విశాఖపై దృష్టి సారించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాజధాని వికేంద్రీకరణతో విశాఖ మరింత అభివృద్ధి చెందగలదని అన్నారు. విశాఖను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు వినూత్న ప్రణాళికలను రూపొం దించడం జరుగుతుందన్నారు. ఇటువంటి పరిస్థితులలో విశాఖలో చాలామంది ఇళ్లను నిర్మించుకోవాలని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రాపర్టీ షో ద్వారా వినియోగదారులు తమ గృహ నిర్మాణాలకు కావలసిన అన్ని రకాల సామగ్రిని ఒకే చోట పొందేందుకు వీలుగా అవకాశాన్ని కల్పించడం జరుగుతోందన్నారు. అపార్ట్‌మెంట్లు, విల్లాలు తదితర నిర్మాణాలలో కొనుగోలుదారులు వినియోగించుకునేందుకు వీలుగా అన్ని వసతులు, సౌకర్యాలతో గృహాలను సిద్ధంగా ఉంచేందుకు తగు సూచనలు చేస్తామన్నారు. ఈ ప్రారంభోత్సవంలో విశాఖ యంపీ ఎంవివి సత్యనారాయణ, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, సీఎంఆర్ గ్రూప్స్ అధినేత మావూరి వెంకట రమణ,పైడా కృష్ణ ప్రసాద్, కాశీవిశ్వేశ్వరరావు మరియు రియల్ సంస్థల అధినేతలు, బిల్డర్లు కొనుగోలుదారులు పాల్గొన్నారు.



---

# జర్నలిస్టు వల్లి కుటుంబానికి రూ. 10 లక్షలు ప్రమాద బీమా చెల్లింపు

- జర్నలిస్టుల సంక్షేమమే విజెఎఫ్ లక్ష్యం
- ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు




విశాఖపట్నం : జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కృషి చేస్తుందని ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు అన్నారు. కొద్ది నెలల క్రితం యలమంచిలి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ కామోష్ వల్లి మృతి చెందాడు. అయితే వల్లి పేరిట విజెఎఫ్ ప్రమాద బీమా పాలసీ చెల్లించియుండటంతో ప్రస్తుతం 10 లక్షల రూపాయిలు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను శుక్రవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు శ్రీనుబాబు వల్లి సతీమణి షేక్ మదీనా బీబీకి అందజేసారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ నిరంతరం సమాజం కోసం పాటుపడుతున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా పాలసీలకు సంబంధించి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వుండాలని కోరారు.

వల్లి కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఇంటిని కేటాయించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వం నుంచి 3 లక్షలు, ప్రజాశక్తి యాజమాన్యం నుంచి లక్ష రూపాయిలు చొప్పున కలిపి మొత్తం 4 లక్షలు వల్లి కుటుంబానికి అందజేసామన్నారు. గతంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వీడియో జర్నలిస్టు భార్గవ్ కుటుంబానికి 3 లక్షలు, విధులలో వున్న కెమెరామేన్‌లకు తీవ్రంగా గాయాలు కాగా 4 లక్షలతో పాటు, ప్రమాదాల బారిన పడిన ఎంతోమంది జర్నలిస్టులకు ప్రభుత్వం తరపున, విజెఎఫ్ తరుపున సాయం అందించడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో విజెఎఫ్ ఉపాధ్యక్షుడు ఆర్.నాగరాజ్‌పట్నాయక్, ప్రజాశక్తి మేనేజర్ నారాయణరావులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం విజెఎఫ్ నిరంతం చేస్తున్న సేవలను కొనియాడారు. వల్లి పట్ల విజెఎఫ్ తీసుకున్న చర్యలు వల్లే ప్రమాద భీమా పాలసీ మొత్తం విడుదల కావడం సాధ్యపడిందన్నారు. ఈ కార్యక్రమంలో వల్లి కుటుంబసభ్యులు, సీనియర్ పాత్రికేయుడు మౌలాన తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం

- చండీ హోమంలో పాల్గొన్న ఈవో త్రినాధరావు
- చైర్మెన్ ఐ.వి.రోహిత్



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం,అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ ఆద్వర్యంలో చల్లపల్లి.ప్రసాద్ శర్మ,ముత్య.వెంకట్రావు, కొంపెల్ల.మూర్తి,కూచిబొట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏఈవో ప్రసాద్,సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్,ఆలయ సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ద,ప్రసాదములు అందజేశారు.

---

# నగరంలో నాలుగు క్లబ్‌లలో ప్రారంభమైన లాన్‌టెన్నిస్ పోటీలు



విశాఖ నగరంలో నాలుగు వేదికలైన ఏ.యు.టెన్నిస్ కాంప్లెక్స్, ఏ.యు. ఫాకల్టీ క్లబ్, ఆఫీసర్స్ క్లబ్, వాల్తేర్ క్లబ్‌లలో జరుగుతున్నాయి . ఈ రెండు రోజులకు మొత్తంగా 80 గేమ్స్ 35 మ్యాచ్‌లుగా జరిగాయి . ఆఫీసర్స్ క్లబ్ నందు నగర పోలీస్ కమీషనర్ ఆర్.కే.మీనా డబుల్స్ విభాగము నందు పాల్గొనడం జరిగినది, ఆర్.కే.మీనాతో కలిసి యోగేష్ చౌదరి డబుల్స్‌లో పాల్గొని ప్రత్యర్థి ఆటగాళ్లయిన దీపక్ సింగ్ మరియు బసంత్ కుమార్ సింగ్‌లతో పోరాడి 07-04 పాయింట్లతో ఓటమి చెందారు.

నేడు ఓపెన్ సింగిల్స్ విభాగంలో 2, 3 రౌండ్లు , క్వార్టర్ ఫైనల్స్ , మరియు సెమి ఫైనల్స్ జరుగుతాయి, నాడు వెటరన్ సింగిల్స్ విభాగంలో 2వ రౌండ్, క్వార్టర్ ఫైనల్స్, మరియు సెమి ఫైనల్స్ జరుగుతాయి, డబుల్స్ విభాగములో రౌండ్ 2, క్వార్టర్ ఫైనల్స్, మరియు సెమి ఫైనల్స్ జరుగుతాయి. టీం ఈవెంట్‌ల విభాగములో సెమి ఫైనల్స్ 4 టీంల మధ్య జరుగుతాయి.

మొదటి పేజీ తరువాయి

## హైందవ ధర్మ పరిరక్షణకోసం ధర్మ పోరాటాలు చేసిన ఏకైక పీఠం శారదాపీఠం

పేర్కొన్నారు. పీఠం ఆధ్వర్యంలో ప్రతి ఏటా శాస్త్ర సభలు, నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. వేదంతో పాటు ప్రాధాన్యత కలిగిన షట్ శాస్త్రాలు అంటే తర్కం, వ్యాకరణం, మీమాంస ఇత్యాది అంశాలపై చర్చ ఉంటుంది. ఇందులో భాగంగా ఆహితాగ్ని సభ కూడా జరుగుతుంది. హిందూధర్మాన్ని అనుసరించే పండితుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడానికి ఈ సభలు దోహదపడతాయి. దేవీ దేవతలకు భక్తి ప్రవత్తులతో యజ్ఞయాగాదులు జరుగుతాయి. పండిత పామరులతో పాటు ప్రముఖులు సైతం ఈ సభలకు హాజరవుతారు. ప్రతీ ఏటా శాస్త్ర సభలను నిర్వాహణ విశాఖ శ్రీ శారదాపీఠం సాంప్రదాయంలో భాగం. శాస్త్ర సభల్లో ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించే పండితులను సత్కరించి, ప్రతిభావంతునికి స్వర్ణకంకణధారణ చేయడం ఆనవాయితీ. సమాజ శ్రేయస్సు కోరే ఈ కార్యక్రమాన్ని ఒక దినపత్రిక అవగాహన లోపంతో విమర్శిస్తూ కథనాన్ని ప్రచురించింది. వాస్తవానికి ఈ సభల నిర్వాహణ బాధ్యతను భక్తులే భుజస్కందాలపై వేసుకుని ప్రతీ ఏటా నడిపిస్తూ వచ్చారు. అయితే ఈ ఏడాది సెక్షన్ 72 ప్రకారం దేవదాయశాఖ పరిధిలో ఉండే వెసులుబాటు ఆధారంగా శాస్త్ర సభలకు సహకరించమని అధికారులను కోరాం . ఈ తరహా కార్యక్రమాలకు దేవదాయశాఖ చట్ట పరిధిలో సహకరించే అవకాశం ఉన్న కారణంగా మాత్రమే దరఖాస్తు చేసాము. ఈ అంశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతుంది. సమాజ శ్రేయస్సును కోరుతూ చేపట్టే కార్యక్రమాన్ని అవగాహన లోపంతో విమర్శిస్తున్నారు. మరొక ముఖ్య విషయమేమిటంటే ఈ తరహా విన్నపం విశాఖ శ్రీ శారదాపీఠం ఒక్కటే చేసినట్లు చిత్రీకరించారు. కానీ, వాస్తవానికి ఇప్పటికే పలు ధార్మిక సంస్థలు సెక్షన్ 72 ఆధారంగా అనేక దేవస్థానముల నుంచి సహకారం పొందారన్న విషయాన్ని విస్మరించారు. పైగా మా అర్జీని దేవదాయశాఖ కమీషనర్ దేవస్థానములకు ప్రతిపాదించారే తప్ప నిధులివ్వాల్సిందిగా సిఫార్సు చేయలేదని గుర్తించాలి. మా పీఠం కూడా దేవదాయశాఖ సహకారం కోసం ఒత్తిడి చేయలేదు సరికదా, ఎప్పటికీ అలాంటి ప్రయత్నం చేయబోదని ఖచ్చితంగా చెబుతున్నాము. వాస్తవానికి జనవరి 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు అంటే కేవలం ఐదురోజులపాటు మాత్రమే వరకు సాగే ఈ కార్యక్రమాన్ని నెలరోజులుపాటు నిర్వహిస్తున్నట్లు ప్రచురించారు. ఈ కథనం పూర్తిగా వాస్తవ విరుద్ధంగా ఉంది. ప్రజలకు వాస్తవాలు ఖండన రూపంలో ఈ ప్రకటన విడుదల చేస్తున్నాం.

ఇటీవల విశాఖ శ్రీ శారదాపీఠం పై సోషల్ మీడియాలో కొందరు అసందర్భ ప్రేలాపనుల చేస్తూ అవాకులు - చవాకులు పేలుతున్నారు. ఇది కుట్ర పూరితంగా సాగుతున్న భాగోతమని పీఠం ఇప్పటికే గుర్తించింది. హిందూ వ్యతిరేక శక్తుల ప్రమేయం ఉందని భావిస్తోంది. పీఠానికి రాజకీయ రంగు పులిమే ప్రయత్నాలు వెనక ఎవరి ప్రమేయముందో అర్ధమవుతోంది. దేవాలయాల్లో హుండీల మాదిరిగానే పీఠాలు, మఠాలకు పాదుకా దక్షిణ ఉంటుంది. భక్తులు గురుపాదుకలుగా వాటిపై దక్షిణ ఉంచితే కనీస పరిజ్ఞానం లేని నీచులు అర్ధం పర్ధం లేని విమర్శలు చేస్తున్నారు. దుష్ప్రచారం చేస్తూ సంస్కారహీనులుగా మారుతున్నారు. సోషల్ మీడియాలో ఈ తరహా బరితెగింపు బాగా ఎక్కువైంది. విశాఖ శ్రీ శారదాపీఠంపై అజ్ఞానంతో అర్ధరహితమైన వ్యాఖ్యలు చేసే వారిని భగవంతుడు క్షమించడు. చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి కూడా విశాఖ శ్రీ శారదాపీఠం వెనుకాడదని ఈ సందర్భముగా హెచ్చరిస్తున్నాము అని తెలియజేసారు.

## సీఎం వైఎస్ జగన్‌తో జీఎన్ రావు కమిటీ సమావేశం

సమర్పించారు. అనంతరం కమిటీ సభ్యులు మీడియా సమావేశంలో మాట్లాడారు. రాజధాని, అభివృద్ధి అనే అంశాలపై కమిటీ సభ్యులం అధ్యయనం చేశాం. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించాం. ప్రజాభిప్రాయ సేకరణకు అనుగుణంగా నివేదిక ఇచ్చాం. రాష్ట్రంలో చాలా ప్రాంతీయ అసమానతలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాలు చాలా వెనకబడి ఉన్నాయి. మరి కొన్ని ప్రాంతాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. వీటి మధ్య సమతూకం సాధించాలి. దీని కోసం రెండు అంచెల వ్యూహాన్ని సూచించాం. ఆంధ్రప్రదేశ్‌కు సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉంది. అలాగే నదులు, అడవులు ఉన్నాయి,. అభివృద్ధి వల్ల పర్యావరణం పాడవకుండా సూచనలు చేశాం. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. అభివృద్ధి అంటే పర్యావరణాన్ని పాడు చేసుకోవడం కాదు. అన్ని ప్రాంతాలను దృష్టిలో ఉంచుకుని సూచనలు ఇచ్చాం. వరద ముంపులేని రాజధాని ఉండాలని సూచనలు చేశాం. సుమారు 10,600 కిలోమీటర్లు తిరిగాం. రాజధాని, అభివృద్ధి అంశాలపై అధ్యయనం చేశాం. అంతా ఒకేచోట కాకుండా అందరికీ అన్నీ అనుకూలంగా ఉండేలా సూచనలు చేశాం. సమగ్రమైన పట్టణాభివృద్ధి, ప్రణాళిక కోసం ప్రయత్నించాం. తుళ్లూరు ప్రాంతానికి వరద ముప్పు ఉంది. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రాన్ని నాలుగు రీజియన్‌లుగా విభజించాలని సూచనలు చేశాం. ఉత్తరాంధ్ర, మధ్య కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ రీజియన్లు విభజించి అభివృద్ధి చేయాలని సూచించాం అని తెలిపారు.

**కమిటీ సిఫార్సులు ఇవే**

రాష్ట్రాన్ని నాలుగు రీజియన్లుగా చూడాలి
ఉత్తరాంధ్ర : శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం
మధ్య కోస్తా : ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా
దక్షిణ కోస్తా : గుంటూరు, ప్రకాశం, నెల్లూరు
రాయలసీమ : చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లాలు
కర్ణాటక తరహాలో రీజినల్ కమిషనరేట్లు ఏర్పాటు చేయాలి
పాలనా వ్యవహారాలు విశాఖలో పెట్టాలి
తుళ్లూరులో అసెంబ్లీ సమావేశాలు
అమరావతిలో రాజభవన్, అసెంబ్లీ సమావేశాలు, హైకోర్టు బెంచ్
విశాఖలో సచివాలయం, సీఎం క్యాంప్ కార్యాలయం, హైకోర్టు బెంచ్
వేసవిలో అసెంబ్లీ సమావేశాలు విశాఖలో నిర్వహించాలి
శ్రీబాగ్ ఒప్పందాన్ని దృష్టిలో పెట్టుకుని కర్నూలులో హైకోర్టు
తుళ్లూరులో నిర్మాణంలో ఉన్న భవనాలు పూర్తి చేయాలి

# 13 జిల్లాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి బొత్స

అమరావతి: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. జీఎన్ రావు కమిటీ నివేదిక సందర్భంగా ఆయన శుక్రవారమిక్కడ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, అయిదు కోట్ల ప్రజల ఆకాంక్షలే ముఖ్యమన్నారు.13 జిల్లాలను అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ విధామన్నారు. ప్రజలకే తప్ప, తాము ప్రతిపక్షాలకు జవాబుదారీ కాదని మంత్రి బొత్స వ్యాఖ్యలు చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి రాజధాని నిర్మించే పరిస్థితిలో ప్రభుత్వం లేదని, అమరావతిని మాత్రమే అభివృద్ధి చేస్తే...మిగతా 12 జిల్లాల సంగతి ఏంటని ఆయన అన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి బొత్స ...గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ప్లాట్లను అభివృద్ధి చేసి ఇస్తామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి అసైన్డ్ భూములపై మాత్రమే మాట్లాడారని తెలిపారు. అసైన్డ్ భూములు మాత్రం రైతులకు ఇచ్చేస్తామని తెలిపారు. రాజధాని ప్రకటనకు 2 నెలలకు ముందే హెరిటేజ్ భూములు కొనుగోలు చేసిందని, ఇది ఇన్‌సైడర్ ట్రేడింగ్ కాదా అని సూటిగా ప్రశ్నించారు. చుట్టాల కోసం టీడీపీ ప్రజల సొమ్ము దోపిడీకి పాల్పడిందని ధ్వజమెత్తారు. భూ సేకరణలో సేకరించిన భూములు ప్రభుత్వం వినియోగిస్తుందన్నారు. ప్రతిపక్షాల నేతలు రాజకీయాల కోసం ఏమైనా మాట్లాడతారని మండిపడ్డారు. ఏ అంశమైనా కేబినెట్‌లో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

అమరావతిని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి బొత్స తెలిపారు. అసెంబ్లీ, రాజ్‌భవన్ ఇక్కడే ఉంటుందన్నారు. సీఎం క్యాంప్ కార్యాలయం విజయవాడలో కూడా ఉంటుందన్నారు. జీఎన్ రావు కమిటీలో అందరూ అవగాహన ఉన్న నిపుణులే అని, అన్ని పరిశీలించాకే నివేదిక ఇచ్చారన్నారు. తుది నివేదికను మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

---

## పౌర రగడ : ఆరుగురు మృతి
## ఢిల్లీలో కారును దగ్ధం చేసిన ఆందోళనకారులు

లక్నో : పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఉత్తర్ ప్రదేశ్‌లో జరిగిన ఘర్షణల్లో ఆరుగురు మరణించారని రాష్ట్ర పోలీసులు శుక్రవారం నిర్ధారించారు. దీంతో పౌర చట్టంపై ఆందోళనల నేపథ్యంలో యూపీలో మరణించిన వారి సంఖ్య ఇప్పటివరకూ ఏడుకు చేరింది. మరణించిన వారిలో ఏ ఒక్కరూ పోలీసు కాల్పుల్లో మరణించలేదని యూపీ డీజీపీ ఓపీ సింగ్ పేర్కొన్నారు. తాము ఒక్క బుల్లెట్‌నుకూడా కాల్చలేదని చెప్పుకొచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిజ్నోర్‌లో ఇద్దరు నిరసనకారులు, సంభాల్, ఫిరోజాబాద్, మీరట్, కాన్పూర్‌లో ఒక్కరేసి చొప్పున మరణించారు. మరోవైపు పౌరచట్టంపై శుక్రవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, అల్లర్లు కొనసాగాయి. ప్రార్ధనల అనంతరం వేలాది మంది నిషేధాజ్ఞలను ధిక్కరించి వీధుల్లోకి పోటెత్తడంతో దాదాపు 13 జిల్లాల్లో ఘర్షణలు చెలరేగాయి. నిరసనకారులు పెద్దసంఖ్యలో వీధుల్లోకి చేరడం, రాళ్లురువ్వడంతో పోలీసులు లాఠీచార్జ్, భాష్పవాయుగోళాలను ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. శుక్రవారం ప్రార్ధనలను దృష్టిలో ఉంచుకుని పెద్దసంఖ్యలో భద్రతా చర్యలు చేపట్టినా అల్లర్లు చెలరేగాయి.

# నగర ప్రతిష్ట ఇనుమడించేలా విశాఖ ఉత్సవ్

- ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి, ముగింపునకు గవర్నర్ రాక
- డిసెంబరు 28, 29 తేదీలలో విశాఖ ఉత్సవ్
- పర్యాటక శాఖ మంత్రి ఎం శ్రీనివాసరావు



విశాఖ సిటీ: విశాఖ, ఉత్తరాంధ్ర సాంస్కృతి, సాంప్రదాయాలు, కళలు ప్రతిబింబించే విధంగా ఈ ప్రాంత ప్రతిష్టను చాటిచెప్పేలా విశాఖ ఉత్సవ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు స్థానిక ప్రజలు ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈనెల 28, 29 తేదీలలో రామకృష్ణ బీచ్, వైయస్సార్ సెంట్రల్ పార్క్‌లో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. విశాఖ ఉత్సవ్ ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హాజరవుతారని, ముగింపు ఉత్సవానికి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ విచ్చేస్తారని తెలిపారు. ప్రముఖ సినీ హీరోలు వెంకటేష్, రవితేజ, సంగీత దర్శకులు తమన్, దేవి శ్రీ ప్రసాద్ ప్రదర్శనలలో పాల్గొంటారన్నారు. టీవీ యాంకర్లు సుమ కనకాల, శిల్పా చక్రవర్తి, భార్గవ్ కార్యక్రమాలను నడిపిస్తారు అన్నారు. ప్రఖ్యాతి గాంచిన సంగీత, గాయనీ గాయకులు, కళాకారులతో ప్రేక్షకులను ఉర్రూతలూగించే విధంగా కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని వెల్లడించారు. అదే సమయంలో స్థానిక కళాకారులు ప్రదర్శించే నృత్య, నాటక, కళారూపాలను వైయస్సార్ సెంట్రల్ పార్క్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్కడే రెండు రోజులపాటు రమణీయమైన, అద్భుతమైన ఫ్లవర్ షో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రత్యేకించి ఉత్తరాంధ్ర లో ఉన్న ప్రముఖ దేవాలయాలకు సంబంధించిన నమూనాలతో టెంపుల్ రెప్లికా ఆర్. కే. బీచ్ లో ఉంటుందన్నారు. సుందర విశాఖ ను సందర్శిస్తూ ఈ ప్రాంత ప్రాముఖ్యతను గూర్చి తెలియజేసి ప్రపంచ స్థాయిలో విశాఖ ఘనకీర్తిని తెలియజెప్పే విధంగా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ముగింపు రోజున విద్యుద్దీపాలతో మత్స్యకారుల కు చెందిన పడవలు, బొట్లతో సముద్రంలో ప్రదర్శన ఉంటుందన్నారు. వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ చారిత్రక ప్రాధాన్యత కలిగిన విశాఖ, ఉత్తరాంధ్ర విశిష్టతను, విశాఖ ప్రతిష్టత అంతర్జాతీయ స్థాయిలో మెరిసే విధంగా ఉత్సవ్ నిర్వహించాలన్నారు. ఉత్తరాంధ్ర లో ఉన్న కళలు, నైపుణ్యాలు రాష్ట్రం, దేశం గర్వించదగ్గ ప్రముఖ రచయితలు, సంగీత, శాస్త్రీయ, జానపద నృత్య కళా రూపాలు, కళాకారులు, రచతలు, నాయకులు, సంస్కర్తలు, మేధావులు వివిధ రంగాలలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖులను గూర్చి కూడా అందరికీ తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లను గూర్చి వివరిస్తూ రామకృష్ణ బీచ్ లో ప్రధాన వేదిక ఉంటుందని, వైయస్సార్ సెంట్రల్ పార్క్ లో రెండవ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బీచ్ లో టెంపుల్ రెప్లికా, ఫుడ్ కోర్ట్, ఫోటో ఎగ్జిబిషన్, స్పోర్ట్స్ ఎరీనా మొదలైనవి ఉంటాయని, వైయస్సార్ సెంట్రల్ పార్క్‌లో స్థానిక కళాకారుల ప్రదర్శనలు, ఫ్లవర్ షో ఉంటాయని చెప్పారు. ప్రారంభం రోజున డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వుడా పార్క్ నుండి కార్నివాల్ మధ్యాహ్నం గం. 3-00 లకు ప్రారంభం అవుతుంది అన్నారు. గం.6-00 లతో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉత్సవాలను ప్రారంభిస్తారని తెలిపారు. ప్రతిరోజు సా. 5-00 గం.ల నుండి రాత్రి గం.10-00 ల వరకు కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. స్టేజి నిర్వహణ, వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల నిర్వహణకు అధికారులను నియమించామన్నారు. ఉత్సవాలకు ఆహ్వానం సీటింగ్, లైటింగ్ ఏర్పాట్లు, శానిటేషన్ లకు అధికారులను, సిబ్బందిని సిద్ధం చేశామన్నారు. బందోబస్తు, ట్రాఫిక్ పోలీసు వారు నిర్వహిస్తారని చెప్పారు. త్రాగునీరు వైద్య సదుపాయాలకు ప్రత్యేక స్టాల్సును ఏర్పాటు చేశామని, డ్వాక్రా మహిళలతో సహా వివిధ శాఖలు, సంస్థలు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను తెలియజేస్తూ స్టాల్స్ ఏర్పాటు చేస్తారన్నారు. ప్రత్యేక బాణసంచా ప్రదర్శన ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఎండి ప్రవీణ్ కుమార్, పోలీస్ కమిషనర్ ఆర్కె మీనా, జీవీఎంసీ కమిషనర్ డా. జి. సృజన, జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాలరావు పి డి డి ఆర్ డి ఎ వి.విశ్వేశ్వరరావు, జడ్పీ సీఈవో నాగార్జున , సింహాచలం దేవస్థానం ఈవో వెంకటేశ్వరరావు, వుడా సెక్రటరీ శ్రీనివాస రావు, శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్, తిప్పల నాగిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### శాంతి యుత సమాజ స్థాపనకు

# క్రీస్తు బోధనలు అవసరం

**రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన కృష్ణదాస్**



శ్రీకాకుళం: శాంతి యుత సమాజ స్థాపనకు క్రీస్తు బోధనలు అవసరమని రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వై.ఎస్.ఆర్.కళ్యాణమండపం లో అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రిస్టమస్ సందర్భంగా తేనీటి విందు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మానవాళి మనుగడకు, సమాజ అభ్యున్నతికి, శాంతి యుత సమాజ స్థాపనకు క్రీస్తు బోధనలు అవసరమని అన్నారు. రాష్ట్ర ప్రజలు సర్వతోముఖాభివృద్ధి సాధించాలని కోరుకుంటున్న వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని, మానవతే మా మతం అన్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నవారు అత్యంత గౌరవనీయ వ్యక్తులుగా సామరస్య పూర్వకంగా జిల్లాలో చూడడం జరుగుతున్నారు. అందరూ మత సామరస్యంతో ఉండాలని, జిల్లాలో శాంతి ఎప్పటి వలె కొన సాగాలని, క్రిస్మస్ అన్ని కుటుంబాల్లో ఆనందాన్ని, సంతోషాన్ని నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. క్రైస్తవులకు ప్రభుత్వం మంజూరు చేసిన స్థలానికి అవసరమగు సహాయాన్ని అందించుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జాయింట్ కలెక్టర్ డా కె. శ్రీనివాసులు మాట్లాడుతూ క్రైసవులు క్రమశిక్షణతో మెలుగుతారన్నారు. నవరత్నాలలో ఫాస్టర్ లకు రూ.5 వేలు పారితోషికం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 820 మంది ఫాస్టర్ లను గుర్తించడం జరిగిందన్నారు. ప్రభుత్వం క్రైస్తవ సోదరులకు అందించిన స్థలంలో సౌకర్యాలు కల్పించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి ఎం. అన్నపూర్ణ మాట్లాడుతూ తమ శాఖ తరపున అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. మత పెద్దలు ప్రార్థనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి జి.జయదేవి, జిల్లా ఖజానా శాఖ ఉప సంచాలకులు జి.నిర్మలమ్మ, జిల్లా బిసి సంక్షేమ అధికారి కె కె. కృత్తిక, సమగ్ర శిక్షా అభియాన్ ఏపిసి పి.వి.రమణ, ఖజానా శాఖ సీనియర్ అక్కౌంట్స్ అధికారి సావిత్రి, పి.ఎం. 15 సూత్రాల కార్యక్రమం సభ్యులు మహిబుల్లా ఖాన్, మాజీ పురపాలక అధ్యక్షులు అంధవరపు వరాహ నరసింహం , క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు పాక కృపానందం, సి హెచ్ ప్రేమ్ కుమార్, డి ఎస్ వి ఎస్ కుమార్, గోడి శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# విఎంఆర్డిఏ పెరెస్పెక్టివ్ ప్లాన్‌పై సమీక్ష వాయిదా

**మెట్రోపాలిటన్ కమిషనర్ పి. కోటేశ్వర రావు**



సిరిపురం: విఎంఆర్డిఏ ద్వారా చేపట్టనున్న దృక్పధ ప్రణాళిక (పెరెస్పెక్టివ్ ప్లాన్) పై ఈ నెల 21వ తేదీన అనుబంధ శాఖలు, ప్రజా ప్రతినిధులతో నిర్వహించ తలపెట్టిన సమీక్ష సమావేశం అనివార్య కారణాల వలన వాయిదా వేసినట్లు విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు తెలిపారు. తదుపరి సమావేశం ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని తెలిపారు.

# సిఎంహెచ్‌ఓను కలిసిన సిఐటియు నాయకులు

విశాఖ సిటీః శుక్రవారం జివిఎంసి ఎంప్లాయిస్ యూనియన్ మరియు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు కొత్త జివిఎంసి సిఎంహెచ్ఒ పోస్టులో జాయినింగ్ అయిన శాస్త్రిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి పరిచయం చేసుకోవటం జరిగింది. అలాగే కార్మికులకు కొన్ని సమస్యలు వున్నాయని, వాటిని వీలైనంత పరిష్కారం చేయాలని తెలియజేశారు. సిఎంహెచ్ఒని కలిసిన వారిలో యూనియన్ నాయకులు గౌ॥అధ్యక్షులు పి.వెంకటరెడ్డి, ప్రధానకార్యదర్శి ఎం.వి.ప్రసాదరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ టి.నూకరాజు, ఉపాధ్యక్షులు పి.అప్పలరాజు, ఎం.ఈశ్వరరావు, సహాయ కార్యదర్శులు ఇ.ఆదినారాయణ, జయబాబు తదితరులున్నారు.

# గీతం నర్సింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వైద్య శిబిరం

*ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవా భావం*

*పౌష్టిక ఆహారం, శారీరక పరిశుభ్రత, పర్యావరణం*

*ప్రారంభించిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ*

సాగర్‌నగర్ః గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ నర్సింగ్ అధ్వర్యంలో స్థానిక గొండయ్యపాలెం ప్రభుత్వప్రాధమిక పాఠశాలలో జరుగుతున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరంలో భాగంగా స్థానికులకు ఈ శుక్రవారం వైద్య పరీక్షలను నిర్వహించారు. గీతం అస్పత్రి వైద్యుల పర్యవేక్షణలో జరిగిన ఈ వైద్య పరీక్షలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులలో సేవా భావం పెరుగుతోందన్నారు. గీతం విద్యార్థులు ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ఎన్ఎస్ఎస్ ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కనకలక్ష్మీ ఎన్ఎస్ఎస్ ద్వారా స్వచ్ఛ భారత్ అమలతో పాటు పాఠశాల విద్యార్థులకు పౌష్టిక ఆహారం, శారీరక పరిశుభ్రత, పర్యావరణం వంటి అంశాలపై అవగాహన కల్గిస్తామని అన్నారు.

ఈ వైద్య శిభిరంలో భాగంగా విద్యార్థులకు, స్థానికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు గీతం ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

### ఆంధ్ర భక్తజనుల కల్పవల్లి, సత్యంగల తల్లి

# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి భక్తుల తాకిడి



బురుజుపేటః మార్గశిర శుక్రవారం భక్తుల తాకిడి నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో మార్గశిర మాసోత్సవములు సందర్భంగా శ్రీ చక్రనవవర్ణార్చన, లక్ష్మీ హోమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహావిద్యాపారాయణ నిర్వహించుట జరిగినది. శుక్రవారం అగుటచే అధిక సంఖ్యలో భక్తులు శ్రీ అమ్మవార్ని దర్శించుకున్నారు. దేవస్థానంలో ప్రతీనిత్యం జరుగు అన్నదానానికి సుమారు 3000 మంది భక్తులకు ప్రసాదంగా అందించారు. శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి నిర్వహించిన క్షీరాభిషేకంలో 42 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. సాయంత్రం టి పవన్ కుమార్ వారిచే నిర్వహింపబడిన తోలుబొమ్మలాట భక్తులను ఎంతగానో అలరించినది. నేడు ఎస్.ఎల్.ఎస్. ప్రసాద్ వారిచే కర్ణాటక సంగీతం ఏర్పాటు చేయడమైనది.


**శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి రథయాత్ర :**

ఆంధ్ర భక్తజనుల కల్పవల్లి, సత్యంగల తల్లి విశాఖ నగరవాసుల ఆరాధ్య దైవం శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి రదోత్సవం 21వ తేదీన సాయంత్రం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దత్తత దేవాలయమగు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం, శ్రీ అంబికాబాగ్ నుండి ప్రారంభమై జగదాంబ, పూర్ణామార్కెట్, కాలేజ్ డౌన్, కొత్తరోడ్ రిడింగ్ రూమ్ మీదుగా శ్రీ అమ్మవారి దేవస్థానంనకు చేరును.

ఈ రథయాత్రలో పులివేషాలు, తప్పెట గుళ్ళు, కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమములు కూడా ఏర్పాటు చేయడమైనదని ఉపకమీషనరు, కార్యనిర్వాహణాధికారి తెలిపారు.

# మద్యనిషేధం పూర్తిగా అమలులోకి రావాలి

**పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర డి.జి.పి గౌతం సవాంగ్**




విశాఖ సిటీః మద్య విమోచన ప్రచార కమిటి రూపొందించిన మద్యం వద్దు - కుటుంబం ముద్దు అనే నినాదంతో కూడిన పోస్టర్‌ను రాష్ట్ర డి.జి.పి గౌతం సవాంగ్ ఆవిష్కరించారు. మద్య విమోచన ప్రచార కమిటి ఛైర్మన్ వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డితో కూడిన ప్రతినిధి బృందం సురేష్ బేత, దుంపా క్రిష్ణారెడ్డి, పూజారి సాయినాద్, కిషోర్ తదితరులు రాష్ట్ర డి.జి.పి గౌతం సవాంగ్‌ను కలిసి ఆంధ్రప్రదేశ్‌లో దశలవారీ మద్య నిషేధం అమలులో పోలీస్ పాత్ర కీలకంగా వుండాలని కోరారు. మద్యం మహమ్మారిని ఆంధ్రప్రదేశ్ నుండి 2024 నాటికి సంపూర్ణంగా పార్రదోలడానికి ఎక్సైజ్, పోలీసు, రెవిన్యూ, పంచాయితీ రాజ్, వైద్య ఆరోగ్య తదితర శాఖల సమిష్టి కృషితో, ప్రజల భాగస్వామ్యంతో సాధ్యమౌతుందని ప్రతినిధి బృందం తెలిపింది. రాష్ట్ర డి.జి.పి గౌతం సవాంగ్ స్పందిస్తూ త్వరలో మద్య విమోచన ప్రచార కమిటితో డి.జి.పి రాష్ట్ర కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తామని, సంపూర్ణ సహకారాన్ని, తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జాబితా తయారీ

## అవినీతికి తావులేకుండా బినామీలపై చర్యలు తీసుకోండి సిఐటియు డిమాండ్

విశాఖ సిటీఃఎపి అవుట్‌సోర్సింగ్ సొసైటీలో ఈమధ్యకాలంలో వేసుకుంటున్న బినామీ పేర్లను వెంటనే నిలుపుదల చెయ్యాలని శుక్రవారం విశాఖ మ్యూజియం వర్కర్స్ సమావేశం విశాఖ మ్యూజియంలో జరిగింది. ఎపి మున్సిపల్ ఫెడరేషన్ (సిఐటియు) గౌ॥అధ్యక్షులు పి.వెంకటరెడ్డి, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.నూకరాజు మాట్లాడుతూ డిమాండ్ చేశారు. ఎపి అవుట్‌సోర్సింగ్ సొసైటీ వచ్చిన తరువాత మాత్రమే ఈ ఇద్దర్ని తీసుకొని వచ్చి, ఇక్కడ పనిలోకి పెట్టడం అంటే ఇంతవరకు పనిచేయని వీరియొక్క జీతాన్ని ఎవరు తీసుకుంటున్నారో ఆ అధికారులు, కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలి. అలాగే ఇన్నాళ్ళు ఇక్కడ పనిచేయని ఈ ఇరువురు కె.అరుణ, ఎస్.నాగమణి వ్యక్తుల్ని విధుల నుండి ఆపివేసి, అవుట్‌సోర్సింగ్ సొసైటీకి ఇవ్వకుండా నిలుపుదల చేయాలి. అలాగే అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సెక్షన్ జోన్-2 పాండురంగాపురం పంప్‌హౌస్‌లో భాస్కరరావు, శాంతి ఆశ్రమంలో ఒకర్ని, 7బ్లాక్‌లలో సంతోష్ ఎప్పుడు విధులు నిర్వహించని ఈ ముగ్గురు వ్యక్తులను తీసుకొని వచ్చి, వీరి పేర్లను ఎపి అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ కార్పోరేషన్ (ఎపిసిఒఎస్) లలో పేర్లను నమోదు చేయిస్తున్నారు. కనుక ఈ సొసైటీకి ఎటువంటి అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకొని, ఇంతవరకు బినామీ పేర్లపై నడుపుతూ ప్రజల సొమ్మును స్వాహా చేస్తున్న కాంట్రాక్టర్లపై మరియు దానికి సహకరించిన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే యుజిడి కార్మికుల 4నెలలు, 3నెలలు బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మీటింగులో ఎం.ఈశ్వరరావు, యుజిడి ఆదినారాయణ, మ్యూజియం కార్మికులు పాల్గొన్నారు.

# మద్యం వద్దు - కుటుంబం ముద్దు

**ఆల్కాహాలు, మత్తుపానీయాల నిషేధం కోరుతూ 2కె రన్**




విశాఖ సిటీః ఇండియా యూత్ ఫర్ సొసైటి, గాంధీ పీస్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన ఉదయం 6:30 గంటలకు విశాఖపట్నంలోని ఆర్.కె. బీచ్ లో 2కె రన్‌ను ఆల్కహాలు, మత్తుపానియాల నిషేధాన్ని కోరుతూ నిర్వహించారు. 2కె రన్‌ను మద్యవిమోచన ప్రచార కమిటి ఛైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థినీ, విద్యార్థులు, యువతను జాగృతులను చేసి, మత్తు పానీయాల నుండి విముక్తి కల్గించడానికి బహుముఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గత 6 నెలలో ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి దశల వారీ మద్య నిషేధంలో తీసుకున్న బహుముఖ కార్యక్రమాల వలన మద్యం వినియోగం 16 శాతం తగ్గిందన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్శిటీలు, కళాశాల ప్రాంగణాలలో సదస్సులు నిర్వహించి విద్యార్థులలో మార్పుకోసం కృషి చేస్తామన్నారు. వ్యాసరచన,వకృత్వ, ఆర్ట్ పోటీలు నిర్వహించి విద్యార్ధులలో ఆలోచనలను రేకెత్తిస్తామన్నారు. ఈ ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొ వి. బాలమోహన్ దాస్ ప్రసంగిస్తూ గాంధీజీ కలలుగన్న మద్య నిషేదాన్ని మనమందరం సమిష్టి కృషితో సాకారం చేసుకోవాలన్నారు. గాంధీజీ పుట్టిన గుజరాత్ లో గత 6 దశాబ్దాలుగా మద్య నిషేధం అమలులో వుందన్నారు. నేడు భీహార్, మిజోరాం రాష్ట్రాలలో సంపూర్ణ మద్య నిషేధం అమలు అవుతుండటం వలన సత్ ఫలితాలు వస్తున్నాయన్నారు. దృడ సంకల్పంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి విజయం సాధించగలరని ఆశాభావం వక్తం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ఇండియన్ యూత్ ఫర్ సొసైటి కో ఆర్డినేటర్ యం. జగదీష్ కుమార్, వై.అప్పలరెడ్డి, యం.జ్ఞానేశ్వరి, వెంకటలక్ష్మి, సురేష్ బేత, దుంపా క్రిష్ణారెడ్డి, పూజారి సాయి నాద్, కిషోర్‌తో పాటు యన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రటన నెం. WAT-RSO-TENDER-16-2019

**పని పేరు మరియు ప్రదేశం**

పూలింగ్ పాయింట్/OEC, DYD, స్టీం షెడ్/ విశాఖపట్నం, సింహాచలం నార్త్ మరియు జగదల్పూర్ వద్ద రెండు సంవత్సరాల కాలంపాటు రౌండ్ ది క్లాక్ జల్లించిన మరియు ఆరిన (ఎండిన) నది ఇసుక RDSO స్పెసిఫికేషన్ నెం. "AARM-916-51" ప్రకారం 10 కి.గ్రా. వాటర్ ప్రూఫ్ సంచులలో ఆవశ్యకత ప్రకారం సరఫరా చేయుట మరియు ఎలక్ట్రిక్ & డీజెల్ లోకోమోటివ్ సాండర్స్‌లో నింపుట.

టెండరు విలువ: రూ. 94,30,745/-, బయాన : రూ.1,88,600/-, టెండరు ఫారం ఖరీదు : రూ. 5,900/-, పని పూర్తి చేయు కాలం : రెండు సంవత్సరములు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం:

06-01-2020 న1500 గంటలు

టెండరు డాక్యుమెంట్లుతో పాటు పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్.

http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (OP) విశాఖపట్నం

PR-597/K/19-20

# విజయభాను సంపాదకీయం

## ప్రజాభిప్రాయాన్ని ఒప్పుకోవాలి

బ్రిటన్‌లో జరిగిన చరిత్రాత్మక ఎన్నికలలో ప్రజలు యురోపియన్ యూనియన్ నుంచి వైదొలుగాలంటూ నిక్కచ్చిగా చెబుతున్న ప్రధాని బోరిస్ జాన్సన్ నాయకత్వంలోని కన్సర్వేటివ్ పార్టీకే అధికారం కట్టబెట్టారు. 650 సీట్లున్న పార్లమెంటులో కన్సర్వేటివ్ పార్టీ సగానికి మించి 360కి పైగా స్థానాలను గెలుచుకున్నది. యురోపియన్ యూనియన్ నుంచి వైదొలుగాలని (బ్రెగ్జిట్) 2016 రెఫరెండంలోనే ప్రజలు తీర్పునిచ్చారు. కన్సర్వేటివ్స్‌తో సహా పార్లమెంటు సభ్యులు తిరకాసులు పెడుతూ ఈయూతో తెగతెంపులు అమలుకాకుండా అడ్డుకుంటున్నారు. బ్రెగ్జిట్‌పై మరోసారి రెఫరెండం జరుపాలనే వరకు పోయింది వీరి వ్యవహారం. గత ప్రధాని థెరీసా మే ఈయూతో ఎడబా టు ఒప్పందం కుదుర్చున్నంక కూడా ఆమె ముసాయిదాలను పార్లమెంటు తిరస్కరిస్తూ పోయింది. ఆమె స్థానంలో ప్రధాని అయిన బోరిస్ జాన్సన్ కూడా ఇదే అనిశ్చితిని ఎదుర్కొని, తెగించి మధ్యంతర ప్రజా తీర్పుకు సిద్ధమయ్యారు. ప్రజల ప్రయోజనాలు, మనోభావాల కన్నా వ్యాపార ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన పార్లమెంటు సభ్యుల మూలంగానే జాన్సన్ ప్రజాతీర్పు కోరవలసి వచ్చింది. ప్రజలు బ్రెగ్జిట్‌కు అనుకూలంగా స్పష్టమైన తీర్పు ఇచ్చినందువల్ల ఇప్పుడిక పార్లమెంటు సభ్యులు అడ్డుకునే సాహసం చేయలేరు. ఇక ఏ మాత్రం సంకోచం లేకుండా వచ్చే నెల చివరికల్లా ఈయూ నుంచి వైదొలుగడమేనని జాన్సన్ తన విజయోత్సవ ప్రసంగంలో స్పష్టం చేశారు. ఈ ఎన్నికలలో లేబర్ పార్టీ తమ బలమైన స్థానాలలో కుప్పకూలింది. ఇంగ్లండ్, వేల్స్‌లోని కార్మికవర్గం లేబర్ పార్టీని వీడి కన్సర్వేటివ్స్‌కు మద్దతునివ్వడం గమనార్హం. 2008 ఆర్థిక సంక్షోభం తర్వా త అమెరికాతో సహా ప్రపంచవ్యాప్తంగా రాజకీ య చిత్రంలో మార్పు కనిపిస్తున్నది. ఈ పరిణా మం బ్రిటన్‌కు విస్తరించింది. ఈయూ నుంచి బయటకు రావాలని ఇంగ్లిష్ ప్రజలు ఇంత పట్టుదలగా ఉండటంలో తప్పేమీ లేదు. ప్రజల సంక్షేమం గురించి దేశ పాలకులు పట్టించుకోవాలె. ఇందులో ఆర్థికవిధానాలు ప్రధానమైనవి. కానీ ఆర్థిక విధానాలపై దేశ పార్లమెంటుకు అధికారాలు లేకుండా పోయాయి. శతాబ్దాలుగా ప్రజలు పోరాడి రూపొందించుకున్న ప్రజాస్వామిక, పార్లమెంటరీ విధానాలు ప్రపంచీకరణ పేర నిర్వీర్యమైపోయాయి. బ్రిటన్ పార్లమెంటు నిస్సహాయంగా చూస్తుంటే, యురోపియన్ కమిషన్, యురోపియన్ సెంట్రల్ బ్యాంక్, ఐఎంఎఫ్ ఇంగ్లాండ్ ప్రజల బతుకులను నిర్ణయిస్తాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పాదుకొల్పిన ఇంగ్లండ్ ప్రజలు ఈ దుస్థితిని జీర్ణించుకో లేకపోతున్నారు. 1990 దశకం చివరి నుంచి- ఆటల పోటీలను చూస్తున్నప్పుడు ఇంగ్లిష్ ప్రజలు ఒకప్పటి మాదిరిగా మొత్తం దేశానికి సంకేతమైన యూనియన్ జాక్‌ను కాకుండా ఒకప్పటి ఇంగ్లిష్ రాజ్యానికి పతాకమైన రెడ్ క్రాస్ జెండాను ఊపడం వారి జాత్యభిమానాన్ని సూచిస్తున్నది. ప్రజల సంక్షేమానికి కోత పెట్టడం, పారిశ్రామిక సంస్థలకు పన్ను రాయితీలు ఇవ్వడం అన్నిదేశాల్లో సాధారణమైపోయాయి. ప్రజలు ఆందోళనలకు దిగుతుంటే ప్రభుత్వాలు అణిచివేయడం మినహా మరే అధికారాలు లేని దుస్థితి ఏర్పడ్డది. ఇంగ్లిష్ ప్రజల పరిస్థితిని ప్రపంచవ్యాప్త పోకడలో భాగంగా అర్థం చేసుకోవాలె. లేబర్ పార్టీ ఈ ఎన్నికల ఫలితాల మూలంగా 1935 తర్వాత ఎన్నడూ లేనంత అత్యంత అధ్వాన్న స్థితికి దిగజారింది. లేబర్ పార్టీ నాయకుడు కార్బిన్ వామపక్ష స్వభావం గల ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రచారానికి వెళ్లారు. సంక్షేమ పథకాలకు భారీగా కేటాయిస్తామని, కీలక పరిశ్రమలను జాతీయం చేస్తామ ని వాగ్దానం చేశారు. కానీ బ్రెగ్జిట్ విషయంలో తటపటాయింపును ప్రదర్శించారు. ప్రజల మనోభావాలను పట్టించుకోకపోవడం, విశ్వసనీయత కోల్పోవడం ఓటమికి ఒక కారణం. ఆర్థిక విధానాల్లో సమగ్రమైన దృక్పథాన్ని ప్రదర్శించి ప్రజలకు చేరవేయకుండా, ఇప్పుడున్న చట్రంలోనే సంక్షేమ పథకాలను, జాతీయీ కరణను అమలు చేస్తామనడం ప్రజలను ఆకట్టుకోలేక పోయింది. ప్రజల సంక్షేమం కోసం కేటాయింపు పెంచుతామని ప్రధాని జాన్సన్ ఎన్నికల సందర్భంగా ప్రకటిం చారు. అయితే ఇంగ్లిష్ ప్రజలు జాత్యభిమానం ప్రదర్శిం చడంతో పాటు అందులో తమకు మేలుచేసే ఆర్థికవిధానా లను తాము చేపట్టాలనే అంతరార్థం కూడా ప్రజా తీర్పులో దాగి ఉన్నది. ప్రధాని జాన్సన్ బ్రెగ్జిట్ అనంతర కాలంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందంతో సరిపెట్టు కోకుండా ప్రజాకేంద్ర ఆర్థికవిధానాలను అనుసరిస్తే, ఇతర దేశాలకు మార్గం చూపినవారవుతారు. యూకేలోని నాలుగు ప్రాంతాల్లో ఒకటైన ఇంగ్లండ్ తీర్పు బ్రెగ్జిట్‌కు అనుకూలంగా ఉన్నది. కానీ మిగతా ప్రాంతాల ప్రజాభిప్రాయం కూడా గమనించదగినది.

## శాస్త్రీయ సమాచార విశ్లేషణలో స్టాటిస్టిక్స్ కీలకం

### గీతం వర్క్‌షాప్‌లో ఎపిసెట్ మెంబర్ సెక్రటరీ




సాగర్‌నగర్‌: గణాంక శాస్త్రం (స్టాటిస్టిక్స్)కు వివిధ రంగాలలో పెరుగుతున్న ప్రాధాన్యతను శాస్త్రవేత్తల నుంచి వాణిజ్య వేత్తల వరకు ప్రతి ఒక్కరు గుర్తిస్తున్నారని ముఖ్యంగా శాస్త్రీయ సమాచార విశ్లేషణకు గణాంక శాస్త్రం కీలకంగా మారిందని ఎపిసెట్ మెంబర్ సెక్రటరి మరియు ఎపి ఆర్‌సెట్ కన్వీరనర్ ప్రొఫెసర్ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు."అప్లికేషన్స్ ఆఫ్ స్టాటిస్టిక్స్" అనే అంశంపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను ఆయన శుక్రవారం ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. సమాచార సాంకేతిక రంగం అభివృద్ధి చెందిన తరవాత విస్తృతంగా లభిస్తున్న సమాచారాన్ని విశ్లేషించి ఉపయోగించుకోవాలంటే గణాంక శాస్త్రం పై అవగాహన అవసరమన్నారు. పరిశోధకులు, శాస్త్రవేత్తలు గణాంక శాస్త్రంను ఒక ఉపకరణంగా వాడుకోవచ్చునన్నారు. దీనికి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను జాగ్రత్తగా ఉపయోగించికోవాలని సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ మాట్లాడుతూ గణాంక శాస్త్రం కంప్యూటర్ సైన్స్‌తో కలిసి డేటా సైన్స్‌గా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. బిగ్‌డేటా ఎనలిటిక్స్, డేటా సైన్స్‌లకు పెరుగుతున్న డిమాండ్ కారణంగా సైన్స్, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర రంగాలలోని వారు గణాంక శాస్త్రం ఉపయోగించుకోవాలని సూచించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రాజగోపాల్ మాట్లాడుతూ బిఎస్సీలో ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్, మేథ్స్, స్టాటిస్టిక్స్‌లతో ప్రత్యేక కోర్సు నిర్వహిస్తున్నామని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎమ్మెస్సీలో స్టాటిస్టిక్స్ కోర్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వర్క్‌షాప్ కన్వీనర్ మరియు గణిత శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఎ.చంద్ర శేఖర్ గణాంక శాస్త్రానికి పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించారు. ఈ వర్క్‌షాప్‌నకు యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడా స్టాటిస్టిక్స్ నిపుణుడు డాక్టర్ ఎమ్.వెంకటేశ్వర రావు, జీవ గణాంక శాస్త్ర నిపుణుడు (బయోస్టాటిస్టీషయన్) కె.సంపత్ రిసోర్స్ పర్సన్‌లుగా హజరై ప్రసంగించారు. సుప్రసిద్ద భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 132వ జయంతి ఉత్సవాల సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ వర్క్‌షాప్‌లో పరిశ్రమలలో గణాంక శాస్త్ర ఉద్యోగస్తులు, విశ్వవిద్యాలయాలలోని బోధనా సిబ్బంది, పరిశోధక విద్యార్థులతో పాటు అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు. వర్క్‌షాప్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ వి.శిరీషా, సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఎ.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణపై జిఎన్ రావు నివేదిక హర్షణీయం

### రాష్టంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి సీఎం జగన్ ధ్యేయం

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి, ఉత్తర నియోజకవర్గ మాజీ సమన్వయకర్త సనపల చంద్రమౌళి**



విశాఖ సిటీః ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న పలు దేశాలతో అభివృద్ధిలో పోటీపడాలనే సంకల్పంతో ప్రాంతీయ, కుల, మత, వర్గ విభేదాలు లేకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందే విధంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై జీఎన్ రావు కమిటీ నివేదిక అను కూలంగా ప్రకటించడంపై సీనియర్ వైకాపా నేత, రాష్ట్ర కార్యదర్శి సనపల చంద్రమౌళి హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయమై శుక్రవారం చంద్రమౌళి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరా వతిలో లెజిస్లేటివ్ క్యాపిటల్, విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్, కర్నూలులో జ్యుడిషియల్ క్యాపిటల్ ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనూ అలా అభివృద్ధి చేయాలనీ సీఎం సంకల్పానికి కృతజ్ఞతలని తెలియజేశారు. నిపుణులతో కూడిన జిఎన్ రావు కమిటీ సాను కూలంగా ప్రకటించింది రాష్ట్రంలోని వేరువేరు ప్రాంతాల్లో పరిపాలనా సాగించ డంతో ముఖ్యమంత్రితో పలు శాఖల మంత్రులు, పలు విభాగాల అధికారులు రాష్ట్రం నలుమూలలా పర్యటనలు చేసి ఏ ప్రాంత సమస్యలను ఆ ప్రాంతంలోనే స్థానికంగా గుర్తించి ఆయా సమస్యల పరిష్కారానికి వీలుంటుందని సనపల చంద్రమౌళి అభిప్రాయపడ్డారు. ఈ వికేంద్రీకరణ నిర్ణయాన్ని ప్రతిపక్షాలు వ్యతిరేకించడం రాష్టాభివృద్ధికి ఆటంక పరచడమేనని చంద్రమౌళి తెలియజేశారు.



కంచరపాలెం పోలీస్ స్టేషన్ సందర్శించిన వెస్ట్ ఏసిపి జి స్వరూప రాణి ఇన్స్పెక్షన్‌లో భాగంగా పలు కేసులపై సమీక్ష నిర్వహించారు.

## భారతీయ ప్రతిభావంతులను అడ్డుకోవద్దు

న్యూఢిల్లీ : భారత దేశం, అమెరికా మధ్య వ్యూహాత్మక వారథిగా భారతీయ ప్రతిబావంతులు పని చేస్తున్నారని, వీరి రాకను అమెరికా అడ్డుకోకూడదని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఇరు దేశాల ఆర్థిక సహకారంలో ఇది కీలకమైనదని చెప్పారు.

హెచ్-1బీ వీసా నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా. అమెరికా కంపెనీలు ప్రత్యేకమైన వృత్తుల్లో విదేశీ నిపుణులను నియమించుకోవడానికి ఈ వీసాలు అనుమతిస్తాయి.

టెక్నాలజీ కంపెనీలు హెచ్-1బీ వీసాల ద్వారా భారత దేశం, చైనాల నుంచి వేలాది మంది ప్రతిభావంతులను నియమించ ుకుంటున్నాయి.

అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ మైక్ పాంపియో, డిఫెన్స్ సెక్రటరీ మార్క్ ఎస్పెర్, భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం వాషింగ్టన్ డీసీలో చర్చలు జరిపారు.

వైట్ హౌస్‌లో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు రాబర్ట్ ఒబ్రెయిన్‌తో జైశంకర్ చర్చలు జరిపారు. అనంతరం జైశంకర్, రాజ్‌నాథ్ సింగ్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిరువురు ట్రంప్‌తో దాదాపు 30 నిమిషాలపాటు మాట్లాడారు.

జైశంకర్ గురువారం భారతీయ విలేకర్లతో మాట్లాడుతూ భారత దేశం నుంచి అమెరికాకు ప్రతిభావంతుల ప్రవాహాన్ని ఆటంకపరచరాదని పాంపియో, మార్క్‌లను కోరినట్లు తెలిపారు. ఈ ప్రవాహాన్ని ఎటువంటి అసమంజసమైన శాసనిక నిబంధనలు అడ్డుకోరాదని కోరినట్లు తెలిపారు. వైట్ హౌస్‌లో కూడా తాను ఈ అంశంపై మాట్లాడినట్లు చెప్పారు.

## ఇళ్ల స్థలాల పంపిణీకై సర్వేను వేగవంతం చేయాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల రెడ్డి**



విశాఖ సిటీః శుక్రవారం నాడు స్థానిక కలెక్టర్ కార్యా లయం నుంచి విశాఖపట్నం, అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌ల తహసీల్దార్లు, అధికారుల బృందాలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన విశాఖ పట్నం, అనకాపల్లి రెవెన్యూ డివిజన్లలో ప్రభుత్వ భూముల సర్వేకు 29 బృందాలను ఏర్పాటు చేసినట్టు, ఆ బృందాలు క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన గ్రామాలలో సర్వే ను ప్రారంభించినట్టు తెలిపారు.

ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నచోట లెవలింగ్ చేయించి, లేఅవుట్లు వేయాలని, ఉపాధి హామీ పథకం కింద ఈ పనులు తక్షణమే ప్రారంభించాలని తెలిపారు. గత రెండు రోజులుగా బృందాల పని తీరుపై, వారి సర్వే పురోగతిపై ఆయన సమీక్షించారు.

ఇంకా సెక్షన్ 22 ఏ కేసులు, ఆక్రమణల క్రమబద్ధీకరణ పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లు పి. కిషోర్, సీతారామారావు, ఎస్ డి సి శ్రీనివాస మూర్తి, డ్వామా పి డి సందీప్, సర్వే శాఖ ఏడి విజయ్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, సర్వే బృందాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గీతంలో అంబరాన్ని తాకిన యువజనోత్సవం

### సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న విద్యార్థులు



సాగర్‌నగర్‌: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి యువజనోత్సవం 'గుసాక్ కార్నివాల్' (గీతం యూనివర్సిటి సైన్స్ యాక్టివిటీ సెంటర్) శుక్రవారం వందలాది మంది విద్యార్థుల సమక్షంలో అట్టహాసంగా జరిగింది. రెండు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి సాంకేతిక యువజనోత్సవం అత్యంత వైభవంగా గీతం విశ్వవిద్యాలయంతో పాటు నగరంలోని వివిధ కళాశాలల నుంచి వందల సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులతో ఈ సాంకేతిక ఉత్సవంలో యువత ఉత్సాహం అంబరాన్ని తాకింది. 'గుసాక్ కార్నివాల్' పేరిట జరిగిన ఈ యువజనోత్సవంలో రోబో పరిజ్ఞానాన్ని అర్థం చేసుకునే విధంగా నిర్వహించిన వర్క్‌షాప్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకోగా నగరంలోని పలువురు యువ చిత్రకారులను ఆహ్వానించి నిర్వహించిన ఆర్ట్‌ఎక్స్‌పో విద్యార్థులను మంత్ర ముగ్ధులను చేసింది. ఈ యువజనోత్సవంలో విద్యార్థులు నిర్వాహకులుగా మారి ఏర్పాటు చేసిన వర్క్‌షాప్ లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా బాలయోగి కళా ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థుల కేరింతల మధ్య ఉత్సాహ భరితంగా జరిగాయి. శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యాలతో పాటు బృంద గానాలతో, విచిత్ర వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

గీతం గుసాక్ కార్నివాల్ లో విద్యార్థుల ఫిల్మ్ ఫెస్టివల్‌కు శుక్రవారం కేరాఫ్ కంచరపాలెం దర్శకుడు వెంకటేష్ మహ హజరై విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు. ఉన్నత చదువులు చదివిన వారు సినీ రంగంలోకి ప్రవేశించడం వల్ల సాంకేతిక ప్రమాణాలు, నూతన ప్రయోగాలు సాధ్యపడతాయన్నారు. అయితే సినిమా రంగంలో గెలుపు, ఓటములను సమానంగా తీసుకురావాలని, వత్తిడులను అధిగమిస్తే విజయం వైపు ప్రయాణం సాగుతుందన్నారు.

గుసాక్ కార్నివాల్ లో భాగంగా బాలయోగి కళాప్రాంగణంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రాక్‌బాండ్ పేరిట విద్యార్థులు పాశ్చాత్య గీతాలతో పాటు పలు సినీ గీతాలతో ఆహూతులను హుషారు పరిచారు. రెండు రోజుల పాటు జరిగిన సాంకేతిక ఉత్సవం ముగింపు సందర్భంగా వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

***సినీసందడి:***

గుసాక్ కార్నివాల్‌లో మొదిటి రోజు ప్రముఖ యువ నటుడు నాగ శౌర్య సందడి చేయగా రెండవ రోజు మత్తువదలరా చిత్ర నిర్మాణ బృందం విద్యార్థుల సమక్షంలో తమ చిత్రంలోని పాటలను విడుదల చేసింది. కార్యక్రమంలో కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.కె.వ.జి.డి. బాలాజీ, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, సహాయ డైరక్టర్ డాక్టర్ ఎన్‌విఎస్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌తోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

- ఉపాధి, ఉద్యోగావకాశాలు పెరుగుతాయి
- పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్



విశాఖ సిటీః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి జరగాలంటే అధికార వికేంద్రీకరణ జరగాలని, అప్పుడే రాష్ట్రంలోని ముఖ్య ప్రాంతాలు అభివృద్ధి చెందుతుందని పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ తెలియజేశారు. ఇటీవల జరిగిన శీతాకాల సమావేశాలలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయిన ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు అందులో వికేంద్రీకరణ జరగాలని, రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో గుంటూరు (అసెంబ్లీ), విశాఖపట్నం (ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్), కర్నూలు (హైకోర్టు) ఏర్పాటు వంటి ప్రతిపాదనను తీసుకువచ్చారు. ఈ విషయమై గురువారం విశాఖపట్నంను ఎగ్జక్యూటివ్ క్యాపిటల్‌గా ప్రకటించిన సందర్భంగా సాగర తీరంలోని పార్క్ హెూటల్ కూడలిలో ఉన్న దివంగత నేత డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైఎస్సార్.. జైజై జగన్ అంటూ నినాదాలతో సాగరతీరం హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి చెందాలంటే క్యాపిటల్ చాలా ముఖ్య నిర్ణయని అన్నారు. సీఎం నిర్ణయాన్ని అభినందిస్తూ ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. రాష్ట్రానికి మరిన్ని అభివృద్ధి ఫలాలు అందించాలని కోరుకుంటున్నట్లు మంత్రి అవంతి తెలిపారు. జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నారని, సామాన్య ప్రజలకు సైతం నవరత్నాలు అందించేందుకు తీవ్ర కృషి జరుగుతోందని అన్నారు.



ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, వీఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ఎమ్మెల్యేలు గుడివాడ అమర్‌నాథ్, అదీప్ రాజ్, తిప్పల నాగిరెడ్డి, డీసీసీబీ చైర్మన్ సుకుమార వర్మ, మాజీ ఎమ్మెల్యేలు మళ్ల విజయప్రసాద్, కుంభ రవిబాబు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, మహిళాధ్యక్షురాలు గరికిన గౌరి, మాజీ అదికార ప్రతినిధి కొయ్య ప్రసాదరెడ్డి, జాన్ వెస్లే, వైఎస్ఆర్‌టియుసి మంత్రి రాజశేఖర్, రొంగలి జగన్నాధం, కోలా గురువులు, విద్యార్థి సంఘం నాయకుడు తుళ్లి చంద్రశేఖర్ యాదవ్ మరియు పలు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం గావించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

**పాస్‌పోర్టు పోయినది**

పోలిశెట్టి రమేష్‌కుమార్
S/o. పోలిశెట్టి జగన్నాధరావు
అను నేను ఈ నెల
16-12-2019 తేదీన బ్యాంక్
ఆఫ్ ఇండియా సీతమ్మధార
నుండి నార్త్ ఎక్స్‌టెన్షన్
రోడ్డులో వెళ్తుండగా
మార్గం మధ్యలో
నా పాస్‌పోర్టు పడిపోయినది.
పాస్‌పోర్టు నెం:
**A 7554690**
దొరికిన వారు ఈ క్రింది
సెల్ నెంబరుకు
తెలియజేయగలరు.
సెల్ నెం : 9866318393

**WANTED**

HIGHER SOCIAL, ENGLISH, MATHS, PET TEACHERS, **P.A.** TO SCHOOL CHAIRMAN WITH PG & HIGH COMPUTER KNOWLEDGE (MALE OR FEMALE), SUPERVISOR FOR
**DAFFODILS SCHOOL,
MADHAVADHARA,
VUDA COLONY.**
Mail: daffodilprincipal@gmail.com

Daffodils
School for a bright future
CELL: 8096262345

**2020 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్**
భారతీయ స్టేషనరీ
& బుక్ సెంటర్
పూర్ణామార్కెట్
కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338,
2561749,

**పాస్‌పోర్టు పడిపోయినది**

విజయవాడ పాస్‌పోర్టు ఆఫీసు
వారు జారీ చేసిన పాస్‌పోర్టు
నెం. **L.6014418**
జారీ చేసిన తేదీ 20/11/2013
యానాం అంబేద్కర్ నగర్
నుండి జనరల్ హాస్పిటల్‌కు
వెళ్ళే దారిలో పడిపోయినది.
కావున దొరికన వారు ఈ
దిగువ చిరునామాకు
తెలియగోరుచున్నాము.
నల్లి సంపత్‌కుమార్
నల్లి నాగేశ్వరరావు
డోర్ నెం: 2-3-010,
అంబేద్కర్‌నగర్
యానాం.
సెల్ నెం : 9491608219

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**A.S.118/2017**

Between :
Appikatla Chandra Mohan & another …Appellants
And
M/s. Usha Bala Chits & Investments Pvt. Ltd., Rep. by its Foreman Ch. Sudakara Rao & 7 others …Respondents

**APPEAL SUMMONS**

To, **Respondents** :

**R-2** : **Smt. Muvvala Sundari,** W/o. Sundara Rao, Yerra Samenthavalasa Vizianagaram District.
**R-3** : **Ramavarapu Swamulu,** S/o. Late Sanyasi, Sr. Grade Teacher, T.W. High School, Bobbili.
**R-4** : **Surla Gyanam,** S/o. Late Mariadas, Sr. Grade Teacher, T.W. High School, Karukutti Village, Saluru.
**R-5**: **Marrapu Rama Murthy,** S/o. Late Potti Naidu, Ravi Konda, Parvathipuram Mandal, Vizianagaram District.
**R-6** : **Kondagorri Tavitan Dora,** S/o. Seethanna Dora, Retired Senior Teacher, Saluru Mandal, Vizianagaram District.
**R-7** : **Billa John Bennyu,** S/o. Yesuratnam, Horticulture Officer, Saluru, Vizianagaram District.
**R-8** : **Goli Vidya Sagar,** S/o. Mathews, Manager, Andhra Bank, Visalakshi Nagar, Visakhapatnam.

That, you are the Respondents 2 to 8 in the above appeal filed by the appellants, against the Decree & Judgement, dated 19-06-2017 passed in O.S.652/2009 by the Hon'ble II Addl. Senior Civil Judge, Visakhapatnam. That, appeal summons in the above appeal have not been served on you in ordinary way and that the Hon'ble Court was pleased to order summons to be served on you by substituted service by way of paper publication. The above appeal stands posted on **08-01-2020** for your appearance. You are therefore hereby called upon to appear either in person or through a duly instructed counsel, before the Hon'ble Court on **08-01-2020 by 10:30 A.M.,** failing which the above appeal will be decided in your absence as ex-parte.

**G. SATYANARAYANA,**
Advocate,
Visakhapatnam.
**Cell : 6301837676**

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.623/2017 in A.S.118/2017**

Between :
Appikatla Chandra Mohan & another …Petitioners/Appellants
And
M/s. Usha Bala Chits & Investments Pvt. Ltd., Rep. by its Foreman Ch. Sudakara Rao & 7 others …Respondents

**APPEAL NOTICE**

To, **Respondents** :

**R-2** : **Smt. Muvvala Sundari,** W/o. Sundara Rao, Yerra Samenthavalasa Vizianagaram District.
**R-3** : **Ramavarapu Swamulu,** S/o. Late Sanyasi, Sr.Grade Teacher, T.W. High School, Bobbili.
**R-4** : **Surla Gyanam,** S/o. Late Mariadas, Sr. Grade Teacher, T.W. High School, Karukutti Village, Saluru.
**R-5**: **Marrapu Rama Murthy,** S/o. Late Potti Naidu, Ravi Konda, Parvathipuram Mandal, Vizianagaram District.
**R-6** : **Kondagorri Tavitan Dora,** S/o. Seethanna Dora, Retired Senior Teacher, Saluru Mandal, Vizianagaram District.
**R-7** : **Billa John Bennyu,** S/o. Yesuratnam, Horticulture Officer, Saluru, Vizianagaram District.
**R-8** : **Goli Vidya Sagar,** S/o. Mathews, Manager, Andhra Bank, Visalakshi Nagar, Visakhapatnam.

That, you are the Respondents 2 to 8 in the above I.A.623/2017 in A.S.118/2017 filed for grant of stay of execution of the decree and judgment dt.19-06-2017 pending disposal of the appeal. That, notices in the above I.A. 623/2017 have not been served on you in ordinary way and that the Hon'ble Court was pleased to order notice to be served on you by substituted service by way of paper publication. The above I.A. stands posted on **08-01-2020** for your appearance. You are therefore hereby called upon to appear either in person or through a duly instructed counsel, before the Hon'ble Court on **08-01-2020 by 10:30 A.M.,** failing which the above I.A.623/2017 will be decided in your absence as ex-parte.

**G. SATYANARAYANA,**
Advocate,
Visakhapatnam.
**Cell : 6301837676**

## నేడు ఎంఎస్ఎంఇ బిజినెస్ మీట్

శ్రీకాకుళం : సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎం.ఎస్.ఎం.ఇ) బిజినెస్ మీట్ ను శని వారం నిర్వహిస్తున్నట్లు ఏపి రాష్ట్ర ఆర్థిక సంస్థ సీనియర్ మేనేజర్ ఏ.ఎస్.వెంకట రావు తెలిపారు. ఈ మేరకు శుక్ర వారం ఒక ప్రకటన విడుదల చేస్తూ శని వారం ఉదయం 10 గంటల నుండి శ్రీకాకుళం ఏపి రాష్ట్ర ఆర్థిక సంస్థ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు వెంకట రావు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెట్టుబడులు పెట్టు టకు అవకాశం గల పరిశ్రమల వివరాలు, పూర్వ పారిశ్రామిక వేత్తల అనుభవాలు, దక్షత, మార్కెటింగు మెళుకవలు, పెట్టుబడులు, సెక్యూరిటి తదితర వివరాలతోపాటు రుణాలు మంజూరులో పాటించే నియమాలు తదితర అంశాలను వివరించడం జరుగు తుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం అమలు చేయు విధా నాలను, రుణ సౌకర్యాలను తెలియజేస్తూ అందుకు అనుగుణంగా చేపట్టవలసిన చర్యలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు.



43వ వార్డు గవర కంచరపాలెం గ్రామ అభ్యుదయ సంఘం నూతనంగా ఎన్నికయిన పాలకవర్గ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే గణబాబుని గోపాలపట్నం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. సంఘ అధ్యక్షులుగా ఆడారి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా పెంటకోట శివ, ఉపాధ్యక్షులుగా భీశెట్టి నాగరాజు, కోశాధికారిగా శ్రీనివాసరావు, తనిఖీదారు పిల్ల చిన్న, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సేవ చేసే బాధ్యత ఉంది

### పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప



అధికారులతో వ్యవసాయ మార్కెటింగ్ చే చేపట్టే వివిధ రకాల పనుల పురోగతి గురించి సమీక్షిస్తున్నా నిమ్మకాయల చినరాజప్ప

పెద్దాపురం : వ్యవసాయ మార్కెట్ కమిటీ సేవ చేసే బాధ్యత ఉందని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మ కాయల చినరాజప్ప తెలిపారు శు క్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్కెట్ కమిటీ రైతులకు సేవ చేసే బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు పన్నులు వసూలు చేయడమే కాకుండా పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని తెలిపారు జనవరిలో నియోజకవర్గంలో లో పలు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయమని మార్కెట్ కమిటీ కార్య దర్శిని ఆదేశాలు ఇచ్చామని తెలిపారు మార్కెట్ కమిటీ పురోగతి, చేస్తున్న అభివృద్ధి పనులుపై ఎమ్మెల్యే కార్యదర్శితో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి కె. సూర్య ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అక్కయ్యపాలెం లలితానగర్ నందు శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ ఛైర్మన్ సత్తి రామకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో 2020 క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, ఎమ్మెల్యేలు గొల్ల బాబురావు, తిప్పల నాగిరెడ్డి, ఉత్తర నియోజక వర్గ సమన్వయకర్త కె.కె.రాజు, నార్త్ బీసీ సెల్ అధ్యక్షుడు బొడ్డేటి గంగామహేశ్, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ కె.పాత్రుడు, జిల్లా ఎస్‌సి సెల్ ప్రెసిడెంట్ బోని శివరామకృష్ణ, జిల్లా మహిళా ప్రెసిడెంట్ పీలా వెంకటలక్ష్మి మరియు బంధువులు,మిత్రులు, శ్రేయభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ మహిళ పోలీసులకు శిక్షణ తరగతులు

కొయ్యూరు : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సచివాలయ మహిళ పోలీసులకు , ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి సిడిపిఓ గౌతమి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఇందులో భాగంగా పంచాయతీ పరిధిలో గల గర్భిణీ స్త్రీల నమోదు చేయాలని, గర్భిణీలు ప్రసవానంతరం రెండు సంవత్సరాలు వరకు కు తల్లి, శిశువు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. అనంతరం 1000 రోజుల్లో సరైన పోషణ లేకపోవడం వల్ల కలిగే పర్యవసానాలు, గర్భిణీ సమయంలో పోషణ, ఆరు నెలలు పూర్తి అయిన బిడ్డకు తల్లిపాలతో పాటు అద నపు ఆహారం, మరియు వైవిధ్యమైన ఆహారం తప్పనిసరి ఎందుకు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ, వంటి వాటిపై ముంచింగిపుట్టు సిడిపిఓ ఇందిరా దేవి మహిళా పోలీసులకు వివరించారు. పంచాయతీ పరిధి గ్రామాలలో గర్భిణీ స్త్రీల నమోదు చేసి, వాటి వివరాలను అందజేయాలన్నారు. సచివాలయ మహిళ పోలీసులు గ్రామాలలో తిరిగి ,గర్భిణి లను గుర్తించి దగ్గరలో గల అంగన్వాడి సెంటర్ కు వస్తున్నారో లేదో పరిశీలన చేయాలన్నారు. ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎం రాజేశ్వరి, ఏ.రత్నం, రమణమ్మ, నాగజ్యోతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలకు ఎలాంటి కష్టం తలెత్తకుండా చూసుకుంటా

### మంత్రి మల్లాడి

యానాం : పుదుచ్చేరి ఎల్జీ కిరణ్ బేడీ కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గం మధ్య విభేదాలకు ప్రజలు మధ్యలో ఇరుకునపటి గిలగిలా కొట్టుకుంటున్నారు. వరదపీడిత ప్రాంతాల్లో టౌన్‌ప్లానింగ్ శాఖ అనుమతి లేకుండా నిర్మించిన ఇళ్ల గురించి వచ్చిన పిర్యాదుల మేరకు ఈ నెల 28 నుంచి మంచినీరు, విద్యుత్ సరఫరా నిలిపివేతకు అధికార్లు చేపట్టిన సన్నాహాలతో సర్వత్రా భయాందోళన మొదలైంది. ఫ్రాన్సుతిప్ప, టైడల్ లాక్ నుంచి మెట్టకూరు వరకు కోరింగనది ఇరుగట్ల పైన, కురసాంపేట నుంచి కొత్త రాజీవ్ నగర్ వరకు ఉన్న మొత్తం 16 కాలనీలలోని 1300 ఇళ్లను కూల్చివేయాలని, ముందుగా సంబంధిత నిర్వాసితులతో ఇళ్లను ఖాళీ చేయించాలని లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ ఆదేశించారు. అధికార్లపై వత్తిడి పెరిగిపోవడంతో 370 మందికి ఇప్పటికే నోటీసులు జారీచేయగా, మిగిలినవారికి నోటీసులు అందించే పనిలో ఉద్యోగులు నిమగ్నమయ్యారు. ఈ పరిస్థితిలో నీరు, విద్యుత్ సరఫరా ఆపేస్తున్నామని, ఇళ్లను 25లోగా ఖాళీ చెయ్యాలని కేబుల్ ద్వారా గురువారం నుంచి హెచ్చరికలు నుంచి మొదలయ్యాయి. సదరు ప్రకటనలతో ఆందోళనకు గురైన ప్రజలు తమకు న్యాయం చెయ్యాలంటూ ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావును కలిశారు. ప్రభుత్వ అతిధిగృహంలోని క్యాంప్ కార్యా లయం వద్ద సంబంధిత నిర్వాసితులతో శుక్రవారం మధ్యా హ్నం మంత్రి మల్లాడి మాట్లాడారు. ఈనెల 16న పుదుచ్చేరి క్యాబినెట్ తో ఇళ్ల తొలగింపుకోసం బేడీ జారీచేసిన ఆదేశాలు గురించి చర్చించనన్నారు.

ఈ నెల 26న క్యాబినెట్ తిరిగి సమావేశమైనపుడు తగు నిర్ణయం తీసుకుంటుందని అంతవరకు చర్యలు తీసుకోరాదని ప్రజాపనుల శాఖమంత్రి ఏ నమశ్శివాయం, విద్యుత్ శాఖామంత్రి ఆర్. కమలకన్నన్ ప్రజాపనులశాఖ, విద్యుత్ శాఖ అధికార్లకు ఆదేశాలు పంపించారన్నారు. వరదపీడిత ప్రాంతమైన ఫ్రాన్సుతిప్పలోని బాలయోగినగర్, పాత రాజీవ్ నగర్ చుట్టూ రింగ్ బండ్ నిర్మించిన తర్వాత వరద ముప్పు తప్పిందని, జీసస్ బొమ్మ నుంచి టైడల్ లాకు వరకు, కురసాంపేట నుంచి ఫరం పేట వరకు రక్షణ గట్ల నిర్మాణంతో భవిష్యత్ లో మొత్తం 16 కాలనీలకు ముప్పు తప్పుతుందని అధికార్లకు పంపిన లేఖల్లో మంత్రులు వివరించారు. ప్రజలకు ఎలాంటి కష్టం తలెత్తకుండా తాను చూసుకుంటానని మల్లాడి తెలిపారు.

## నేడు వైఎస్ఆర్ నేతన్న నేస్తం ప్రారంభం

శ్రీకాకుళం : నేడు నేతన్న నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం ప్రారంభించనున్నట్లు హేండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ సహాయ సంచాలకులు ఎం.పద్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్. నేతన్ననేస్తం కార్యక్రమాన్ని అనంతపురం జిల్లాలో ప్రారంభించనున్నారని తెలిపారు. స్వంత మగ్గం కలిగిన ప్రతీ చేనేతదారునికి వై.ఎస్.ఆర్. నేతన్న నేస్తం పథకం క్రింద ఏడాదికి రూ.24,000 లు ఆర్థిక సాయాన్ని అందచేయనున్నారని తెలిపారు. జిల్లాలోని పొందూరులో ఈ కార్యక్రమాన్ని శాసన సభాపతి ప్రారంభిస్తారని చెప్పారు. జిల్లాలో 1,457 మంది చేనేత కార్మికులకు ఈ పథకం క్రింద ఆర్థిక సాయాన్ని అందించడం జరుగుతుందని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉపాధి కూలీ మృతి

నాతవరం : నాతవరం మండలం ఎం.బెన్నవరం గ్రామ పంచాయతీ ములగపూడి గ్రామానికి చెందిన సింగంపల్లి కొండ(63) ఉపాధి హామీ పథకంలో పనికి వెళ్లి అకస్మాత్తుగా పని ప్రదేశంలో కుప్పకూలి మృతి చెందాడు. శుక్రవారం ఉదయం గ్రామంలో చరణ్ శ్రమశక్తి గ్రూపుకు చెందిన సింగంపల్లి కొండ వద్ద కందకాలు తవ్వుతుండగా మృతి చెందటం జరిగింది.

## విద్యార్థినులు అప్రమత్తంగా వుండాలి

ఎస్.రాయవరం: విద్యార్థినులు ఎల్లవేళలా అప్రమత్తంగా వుండాలని ఎస్ఐ ధనుంజయ సూచించారు. అడ్డురోడ్డు గాయత్రీ జూనియర్ కళాశాలలో దిశ నిర్భయ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు, మహిళలపై రోజు రోజుకు దాడులు పెరుగుతున్నందున అనుక్షణం అప్రమత్తత అవసరమన్నారు. నిర్భయ ఉన్నావ్ ఘటనలలో అమాయక మహిళలు బలి అయ్యారన్నారు. గ్రామాలలో దొంగ తనాలు జరుగుతున్న నేపథ్యంలో అపరిచితులు అనుమానా స్పదంగా కనిపిస్తే 100 నెంబరుకు ఫోన్ ద్వారా సమచారమివ్వాలని సూచించారు. బంగారం మెరుగు పేరుతో గ్రామాలలో తిరిగే మోసగాళ్ల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు.

## అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్‌కి సావిత్రిభాయి పూలే అవార్డు

చీడికాడ : వడ్డాది చోడవరం కేంద్రాలుగా ఉత్తమ సేవలు అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థకు సావిత్రిభాయి పూలే నమ్మాన్ అవార్డు లభించింది. ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో ఉత్తమ సేవలందించిన స్వచ్ఛంద సంస్థలకు ప్రతీ యేటా సావిత్రిభాయి పూలే ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తమ సంస్థలను ఎంపిక చేస్తారు. అందులో 2020 ఏడాదికి ఈ సంస్థకు ఉత్తమ ఆర్గనైజేషన్ అవార్డు లభించింది. గత 12 సం॥రాలు ఈ ప్రాంతంలో పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిస్వార్ధ సేవలు అందిస్తున్నామన్నారు. అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థకు తగిన గుర్తింపు లభించిందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే నెలలో ఈ అవార్డు విశాఖకు ప్రదానం చేయనున్నారు.

## 22న ఉత్తరవాహినిలో కాపునాడు వన సమారాధాన

నర్సీపట్నం : బలిఘట్టం ఉత్తరవాహినిలో ఈ నెల 22న కాపు నాడు వన సమారాధాన నిర్వహిస్తున్నట్లు కాపు నాడు ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, గుడివాడ అమర్‌నాథ్, పంచకర్ల రమేష్, మాజీ గ్రంధాలయ ఛైర్మన్ తోట నగేష్, జనసేన నాయకులు గెడ్డం బుజ్జి హాజరవుతున్నారని కమిటీ వారు తెలిపారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల కాపులు విధిగా హాజరు కావాలన కమిటీ సభ్యులు పిలుపు నిచ్చారు.

## ఆంధ్రాయూనివర్శిటీ అర్థశాస్త్ర విభాగం నూతన విభాగాధిపతిగా ప్రసాదరావు బాధ్యతలు స్వీకరణ



ఏయూ : ఆంధ్రాయూనివర్శిటీ అర్థశాస్త్ర విభాగం నూతన విభాగాధిపతిగా పూర్వ రెక్టార్ మరియు ఇసి సభ్యుడు ప్రసాదరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజి ప్రిన్సిపాల్ జి.సత్య నారాయణ, ఆర్‌జెకెయుటి ఛాన్సలర్ ప్రొ.కె.సి.రెడ్డి ఆయనను అభినందించారు.

డిపార్టుమెంట్ బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్ సిహెచ్.అప్పారావు, ప్రిన్సిపాల్ ప్రొ.ఎంయం. సుందరరావు, పూర్వ ఆచార్యులు, విభాగ ఆచార్యులు, నాన్ టీచింగ్, రిసెర్చ్ స్కాలర్స్ మరియు విద్యార్థి, విద్యార్థినులు ఈ కార్యక్రమంలో హాజ రయ్యారు.

## జనవరి 6న జిప్మెర్ ఆసుపత్రి భూమి పూజ




యానాం : 2020 జనవరి 6న నూతన సంవత్సరము లో జిప్మెర్ ఆసుపత్రి యానాం బ్రాంచి కి భూమి పూజ చేసి పనులు ప్రారంభించనున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు.

శుక్రవారం స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో హెూమియోపతి, ఆయుర్వేదిక్ ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో హెల్త్ మేళ క్యాంప్ నిర్వహించారు.

# వైసీపీలో టీడీపీ నాయకులు చేరిక



భీమునిపట్నం: స్థానిక మంత్రి అవంతీ క్యాంపు కార్యాలయం లో శుక్రవారం భీమిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ నాయుకులు సుమారు ఇరవైమంది వైసీపీలో చేరారు. వారికి భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్తంశెట్టి మహేష్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేశారు. జాయిన్ వారిలో బంక శ్రీనివాసరావు, ఎస్.రాము, పి.గంగరాజు, ఎస్. అప్పల రెడ్డి, కె.ధర్మారెడ్డి, ఎ.అప్పల రెడ్డి, జి.రాజేశ్వరరావు (రాజు), టి.నానాజీ, పి.తిలక్ తోపాటు ఇంకొంత మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమములో ఎ. రాము నాయుడు, ఎ.నరసింగ రావు, జి. మధునాయుడు, డింగి. హరికిరణ్ రెడ్డి, ఆర్. ప్రభాకర్ నాయుడు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కొలకత్తా ప్లానిటోరియంను సందర్శించిన కమిషనర్ కోటేశ్వరరావు



విశాఖపట్నం : కోలకత్తాలో నేషనల్ సెంటర్ ఫర్ సైన్స్ మ్యూజియం, బిర్లా ప్లానిటోరియం, డిజిటల్ ప్లానిటోరియం లను శుక్రవారం కమిషనర్ పి.కోటేశ్వరరావు సందర్శించారు. విశాఖ పట్నంకు ప్లానిటోరియం, నాచురల్ హిస్టరీ మ్యూజియంలు త్వరలో రానున్న దృష్ట్యా వీటి పై అధ్యయనానికి వెళ్ళేరు. ఇండియా లోనే పెద్దదైన రీజినల్ సైన్స్ సెంటర్ ను కూడా సందర్శించారు. డిజైన్, సీటింగ్, డోమ్‌స్ట్రక్చర్, ఇతర సాంకేతిక అంశాల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు.NCSM డైరెక్టర్ జనరల్ అరిజిత్ దత్త చౌదరి ని కలిసి అక్కడి మ్యూజి యంల వివరాలను తెలుసుకొని, అతనిని విశాఖపట్నంకు రావాలని ఆహ్వానించారు. క్రియేటివ్ మ్యూజియం డిజైన్స్ ఎండి సుబ్రతాసేన్ ను ప్లానిటోరియం ప్రాజెక్టుకు సంబంధించిన పిఆర్‌ను వీలున్నంత త్వరగా తయారుచేయాలని కోరారు. వారి అనుభవం తో ఈ ప్రాజెక్టులకు అన్ని విధాలా సహకరిస్తామని దత్త చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో NCSM ఎక్స్ క్యురేటర్ డా.జిలాని, vmrda ఈ.భవాని శంకర్, సోమశేఖర్ పాల్గొన్నారు.

# గొర్రెలు పెంపకందార్ల శిక్షణా కార్యక్రమము

భీమునిపట్నం : శ్రీ యశోద క్రిష్ణ గొర్రెలు సంఘం ఆధ్వ ర్యంలో సంఘం అధ్యక్షుడు పల్లా పోతురాజు వైస్ ప్రెసిడెంట్ పూసర్ల రామారావు సంఘ సభ్యు లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం భీమిలి మండలం టి.నగరపాలెము పంచాయతీ గొల్లలపాలెము గ్రామంలో ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పూసర్ల రామారావు మాట్లాడుతూ గొర్రెలు, మేకలు పెంపకం దార్లు వాటి ఆధారం గా జీవనం సాగిస్తున్న కుటుంబాలు నైపుణ్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా టి.నగరపాలెం గ్రామ పరిధిలో గ్రామీణ పశు వైద్య శాల భవనము కావాలని అధికారులు చెప్పారు. పశు వైద్య అధికారులు శిక్షణ లో పాల్గొన్న సభ్యులు కు తగు సలహాలు, సూచనలు ఇచ్చి ఈ విదం గా గొర్రెలు పెంపకం దార్లు ఆర్థికంగా వెనకబడి వున్నారని, వాళ్ల ఆదాయం రెట్టింపు కోసము ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయ సహాకారాలు అందిస్తుందని అన్నారు. ఆర్థిక భరోసా కోసం ఆదాయం రెట్టింపు కోసమూ ,జబ్బులు రాకుండా సకాలము లో గొర్రెలకు టీకాలు, మందులు వేయాలని సంతాన ఉత్పత్తి కొరకు పొట్టేలు మార్పడి జరగాలని, జీవాలు పెరుగుటకు తగు మెలకువులును చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ఎన్.కరణాకర్, మండల పశు వైద్య అదికారులు ఎ.డి వెంకటరమణ, దాకమర్రి వెటర్నరీ డాక్టర్ పూర్ణిమ, సచివాలయం డాక్టరు సంతోష్ జీవ మిత్ర మొల్లి అప్పలరాజు తదితరులు ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వటము జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద లు పోట్నూరు రాము, పల్లా అప్పారావు, తమ్మిన వెంకటరమణ పాత్రుడు, పి.చంద్రశేఖర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పౌరసత్వ బిల్లును వెనక్కి తీసుకోవాలి - నిరసనగా సీపీఎం రాస్తారోకో



సబ్బవరం : పౌరసత్వ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని సిపియం పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పాడ సత్యవతి డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మండల సిపియం ప్రధాన కార్యదర్శి ఉప్పాడ సత్యవతి ఆధ్వర్యంలో గురువారం సబ్బవరంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపియం నాయకురాలు సత్యవతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టి ప్రజల మనోభావాలను దెబ్బ తీసే విధంగా సిఎంను ప్రవేశ పెట్టడం ద్వారా విదేశీ పౌరసత్వం అమలు చేయటం అన్యాయమన్నారు. ప్రభుత్వం నేడు భారత దేశంలోకి చొచ్చుకొని వచ్చిన వారికి భారతీయ పౌరసత్వం కల్పించటం ప్రాంతీయ విభేదాలను రెచ్చకొట్టడమే అవుతుందని అభిప్రాయపడ్డారు. దీంతో ప్రపంచ దేశాలన్నీ బిజెపి మత తత్వ పార్టీ విధానాలను కట్టిస్తున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా ఏకపక్ష నిర్ణయాలతో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో రవాణా ఛార్జీల పేరుతో ప్రతీ వస్తువుపైన ధరల భారం పడిందన్నారు. దీంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా నలిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించాలంటే ధరలు దిగి రావాలని, కొన్ని పథకాలు రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాస్తారోకో కార్యక్రమంలో సిపియం కార్యకర్తలు మొల్లేటి గౌరీసు, కె. కోటేశ్వరరావు, ముఠా కార్మిక సంఘం నేతలు ఎస్ నూక రాజు, దేముడు, బంగారయ్య, పెంటారావు, గొర్లి సత్యారావులు పాల్గొన్నారు.

# కేన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరంకు స్పందన



నర్సీపట్నం : నర్సీపట్నం సిటీ క్లబ్ ఆవరణలో శుక్రవారం కేన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం మొట్ట మొదటి సారిగా విశాఖపట్నం మహాత్మగాంధీ కేన్సర్ ఆసుపత్రి వారి సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని నర్సీపట్నం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత కాయల సన్యాసి పాత్రుడు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నంలో కేన్సర్ నిర్ధారణ ఉచిత పరీక్షలు నిర్వహిం చడం గొప్ప విషయ మన్నారు. కేన్సర్ నిరోదానికి అవ గాహనను ప్రజలు తెలుసు కోవా లన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరాన్ని నిర్వహించిన గాంధీ కేన్సర్ ఆసుపత్రి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. గాంధీ ఆసుపత్రి అంకాలజిస్ట్ డాక్టర్ సుబద్ర మాట్లాడుతూ కేన్సర్ మొదటి స్టేజిలో గుర్తిస్తే తప్పనిసరిగా తగ్గించుకోవాలన్నారు. దేశంలో ఆహార జీవనశైలిలో మార్పు పర్యావరణ మార్పులు జన్యు సమస్యలతో కేన్సర్ వ్యాధి పెరిగిందని, దీని పట్ల ప్రజలు అవగాహన కల్పించుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జీవితంలో ఒక్కసారైనా ఈ పరీక్షలు చేయించుకోవాలన్నారు. శిబిరం నిర్వహణకు నర్సీపట్నం సిటీ క్లబ్, జనవిజ్ఞాన వేదిక, ఐద్వా, ప్రజా ఆరోగ్య వేదిక సహకరించారు.

## ఏజెన్సీలో గిరిజనేతరులవద్ద ఉన్న భూములను

# ప్రభుత్వం వెంటనే స్వాధీన పరుచుకోవాలి

### గిరిజన సంఘం నాయకులు కొండలరావు, సుబ్బారావు

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రము లో గిరిజన సంఘం ఆధ్వర్యంలో తాహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈసందర్భంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి ఎస్, కొండల రావు, ఉపాధ్యక్షులు జన్ని సుబ్బారావు, మాట్లాడుతూ గిరిజనుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడి గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70 చట్టాన్ని రద్దు చేయాలని హైకోర్టులో కేసు వేసిన రొబ్బి శంకరరావు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజన ప్రాంతాల్లో బినామీ పేర్లతో గిరిజనేతరలు భూస్వాములు భూములు కొంటున్నా భూములకు రిజర్వేషన్లు చేయరాదని, ఇప్పటి వరకు గిరిజనేతరుల ఆక్రమణలో ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం పరచుకొని నిరుపేద గిరిజను లకు పంపిణీ చేయాలని ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను ప్రభుత్వం కూల్చి వేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు క్రిష్ణ,భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.




అనంతగిరి,మండలకేంద్రం తాహశీల్దార్ ఆఫీసు వద్ద ధర్నా చేస్తున్న గిరిజన సంఘం నాయకులు

## తాటితూరు పాఠశాలకు

# ఆర్ఓ ప్లాంట్, సోలార్ ప్లాంట్, బయో టాయిలెట్ వితరణ



భీమునిపట్నం : భీమిలి మండలం తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు "సనా" ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకురాలు సంచితా గజపతిరాజు మంచి నీటి ఆర్.ఓ ప్లాంట్, సోలార్ ప్లాంట్, బయో టాయిలెట్ లను ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రమేష్ నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ స్వచ్ఛ భారత్ ఉద్యమాన్ని చేపట్టి రాజకీయాలను, ప్రజల మనస్సు లను స్వచ్ఛంగా ఉండేటట్లు అనేక కార్యక్రమాలు చేపట్టి దేశ అభివృద్ధి కి కృషి చేస్తున్నారని తెలిపారు. సనాఫౌండేషన్ పాఠశాలకు ఇలా ఇవ్వడంపట్ల అభినందించారు. వీటిని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ఉపాధ్యా యులదేననీ తెలిపారు. సనా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సనా గజపతిరాజు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ఆదర్శంగా తీసు కొని ఈ కార్యక్రమం చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు బాగుంటే దేశం బాగుంటుందని అన్నారు.ఇప్పటికీ ఉత్తరాంధ్రలో సుమారు 40 స్కూల్స్‌కి అందజేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎన్.మెహ్రా మాట్లాడుతూ సుమారు 35లక్షల విలువ గల ప్రాజెక్టును పాఠశాలకు ఇచ్చినందుకు సనా గజపతిరాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి.ఎస్.వి ప్రసాదరావు, సత్య నారాయణ, మురళీధర్, శ్రీనివాస రావు, ప్రభావతి,సత్యవతి, పంచాయతీ కార్యదర్శి శంకర్రావు,మాజీ ఎం.పి.టి.సి నాగమణి, పాఠశాల పి.హెచ్. సి చైర్మన్ నందిక లక్ష్మి, కమిటీ మెంబర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రముఖులకు 'అక్కినేని' అవార్డులు

విశాఖపట్నం: వివిధ రంగాల్లో నిష్ణాతులైనవారిని ఎంపిక చేసి పద్మభూషణ్, నటసామ్రాట్ డా.అక్కినేని ఆరవ అంతర్జాతీయ పురస్కారాలను ఈనెల 21వతేదీన (నేడు) విశాఖలో నిర్వహించ నున్నట్లు అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంఘం వ్యవ స్థాపక అధ్యక్షుడు డా.తోటకూర ప్రసాద్, అధ్యక్షురాలు అకునూరి శారద సంయు క్తంగా తెలియజేశారు. సిరి పురంలో ఉన్న స్థానిక హోటల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ నేడు శనివారం సాయంత్రం 5 గంటల నుండి వుడా చిల్డ్రన్ ఎరినా హాల్ వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మహారాష్ట్ర గవర్నర్, మాజీ కేంద్రమంత్రి చెన్నమనేని విద్యా సాగర్‌రావు తదితరులు హాజరవు తారని తెలిపారు.

## ఈనెల 27న విద్యుత్ ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ

విశాఖపట్నం : విద్యుత్ ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రూపొందించిన 2020 డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 27న జిల్లా పరిషత్ సమీపంలో ఉన్న అంకోసా సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఈపీడీసీఎల్ యూనిట్ ప్రెసిడెంట్ ఎ.అప్పలరాజు అన్నారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

సంఘ ఐక్యతను చాటి చెప్తూ ఉద్యోగుల సంక్షేమానికి దోహదపడే 'డైరీ-2020' ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం రాష్ట్ర నాయకుల సారధ్యంలో ఈనెల 27న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే రోజున ఉదయం 9.30 గంటలకు గ్రీన్ పార్కు హోటల్ ఎదురుగా ఉన్న ఇపిడిసిఎల్ విద్యుత్ కార్యాలయం నుంచి ఉద్యోగులు, సంఘ రాష్ట్ర ప్రతినిధులు సమావేశ స్థలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.వి.వి.నాగేశ్వర రావు, పి.ఆనంద్‌బాబు, డి.పాండు దొర, కె.టి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిగా విశాఖకు మహర్దశ

విశాఖపట్నం: నవ్యాంధ్రప్రదేశ్‌కు మూడు రాజధానులలో విశాఖపట్నం ఒకటి గుర్తించడం హర్షనీయమని పాయకరావుపేట శాసనసభ్యులు, వెల్ఫేర్ కమిటీ సభ్యులు గొల్ల బాబూరావు అన్నారు.

శుక్రవారం వైసీపీ నగర కార్యాలయంలో ఆయన ఈ మేరకు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అన్ని వసతులున్న విశాఖను మూడవ రాజధానిగా గుర్తించడంతో ఉత్తరాంధ్ర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న విశాఖను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బోని శివరామకృష్ణ, శేషారత్నం, శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెలవారీ సినీ సంగీత విభావరి



విశాఖపట్నం : మదిని దోచిన ఘంటసాల గీతాలు... రాగమాలిక సాంస్కృతిక సేవా సంస్థ 136వ మాస గీత మాలిక శుక్రవారం సాయంత్రం ప్రేమసమాజం ఆడిటోరియంలో నిర్వహించారు. గాయకులు కె.వి సత్యనారాయణ పాడిన శ్రీ శైల శిఖరాన, అంజలి పాడిన నీ పాదములు చేరి, అన్నా జీరావు, మీనా కుమారి పాడిన పలకరించితేనే, జి.సత్యనారాయణ పాడిన భలే మంచి రోజు, పార్ధ సారధి పాడిన దిల్ క్యాకరే, జగన్నాధం పాడిన మాతా జగన్మాత, మహ్మద్ ఖాన్, కీర్తి పాడిన ఝుమ్మంది నాదం, ఇందిరా సాహిణి పాడిన మదిలో వీణాలు మ్రోగే, కె.వి.సత్యనారాయణ, సునీత పాడిన హిమగిరి సొగసులు, చింతపల్లి పాడిన రాశికరాజ వంటి నాటి మేటి చిత్ర గీతాలు రస హృదయాలను రంజింపజేసింది. తొలుత జరిగిన సభలో వికసం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, రాగమాలిక అధ్యక్షులు చౌదరి అప్పారావు, ఎస్పీ బాలు సంగీత సేవా ట్రస్ట్ అధ్యక్షురాలు ఎం.రమణి లు ఘంటసాల చిత్రపటానికి పూల మాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు.

కార్యక్రమంలో వివిధ కళా సంస్థల ప్రతినిధులు పల్లా వెంకటేష్ మాస్టార్, ఎస్.ఎస్.ఎన్.రాజు, ఫణి స్వామి, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



వెస్ట్ సబ్ డివిజన్ సి ఐ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు.1998 బ్యాచ్ కు చెందిన శ్రీనివాస రావు ఎస్సైగా ద్వారక, టూ టౌన్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహించి ప్రమోషన్ గా సి ఐ డి కి ట్రాన్స్ఫర్ అయ్యారు, సీఐగా సి ఐ డి లో మూడు సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించి పలు కేసులు చేధించారు. ఈరోజు వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ సి ఐ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ఈ సబ్ డివిజన్ లో నేరాలు నియంత్రణ కొరకు తనదైన శైలిలో నియంత్ర ఇస్తాను అని అన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం జగన్



విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విజయవాడలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ాా1 కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్న ముఖ్యమంత్రి కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందించినవారికి అవార్డులను అందచేశారు. ఈ వేడుకల్లో ంమంత్రి సుచరిత, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని, ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యేలు ఉండవల్లి శ్రీదేవి, రక్షణ నిధి, మేరుగు నాగార్జున, కైలే అనిల్, సామినేని ఉదయభాను, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు. అంతకు ముందు హోంమంత్రి సుచరిత మాట్లాడుతూ మంచి పాలకుడు రావాలని మీరు చేసిన కన్నీటి ప్రార్థనలు ఫలించాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరు నెలల పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అండగా నిలిచారు. నామినేటెడ్ పదవులు, పనుల్లో పెద్ద పీట వేశారు అని అన్నారు.

# నేటి నుంచి మీసేవలు బంద్ ప్రకటించిన మీసేవ ఆపరేటర్లు

కాట్రేనికోన : తమ డిమాండ్లను పరిష్కరించాలని మీసేవ కేంద్రాల ఆపరేటర్లు శుక్రవారం నేటి నుంచి బంద్ ప్రకటించారు. ఇప్పటి వరకూ తాము ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచి ఎన్నో సేవలు అందించామని ఇప్పుడు గ్రామంలో సచివాలయల కారణంగా తాము ఉపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు మీసేవ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.తమకు గ్రామంలో గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో రెవెన్యూ అధికారులుకు కాట్రేనికోన లో మీసేవ ఆపరేటర్లు వినతిపత్రం అందజేశారు.

## ముమ్మిడివరంలో విద్యుత్ పొదుపు వారోత్సవాలు

ముమ్మిడివరం : విద్యుత్ పొదుపు వారోత్సవాలు సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు ముమ్మిడివరం లోబైక్ ర్యాలీ నిర్వహించారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో ముమ్మిడివరం, ఐ. పోలవరం, ఉప్పలగుప్తం కాట్రేనికోన మండలాల అధికారులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ ఆదా చేయాలని అనవసరంగా విద్యుత్ ను వినియోగించకూడదనీ ఎల్ ఈడీ బల్బు లు ఉపయోగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జేసుదాసు, డిఈ దేవయ్య, ముమ్మిడివరం ఏఈ ప్రసాద్,ఐ. పోలవరం ఏఈ శ్రీనుబాబు, ఉప్పలగుప్తం ఏఈ నాగేశ్వరరావు, కాట్రేనికోన ఏఈ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులు ఆకలికేకలు
## 11 నెలలుగా జీతాలు లేని వైనం
### ఆర్ బి ఎఫ్ జోక్యంతో డిప్యూటీ కమిషనర్ స్పందన

కాకినాడ: దేవాదాయ శాఖ అర్చకుల జీవితాలతో చెలగాటమాడుతోంది.ఈవోలు, మేనేజర్ లు జీతాలు తీసుకుంటున్నారు. భక్తునికి భగవంతునికి అనుసంధాన కర్తగా పనిచేస్తున్న అర్చకుల కడుపు మాడుస్తున్నారు.కాకినాడ నగరంలోని సంత చెరువు వద్ద ఉన్న ప్రముఖ దేవాలయం శ్రీ కనకదుర్గమ్మ ఆలయం.ఈ ఆలయానికి నిత్యం వందలాది భక్తులు వస్తారు. శుక్రవారం అయితే కిటకిటలాడుతుంది. ఈ ఆలయంలో పనిచేస్తున్న ఇద్దరు అర్చకులకు 11 నెలలుగా దేవాదాయశాఖ జీతాలు చెల్లించడం లేదు.దేవునికి నైవేద్యం పెట్టి ఖాళీ కడుపుతో ఇంటికి వెళ్లి అర్చక కుటుంబాలు ఆకలితో గడుపుతున్నాయి. శుక్రవారం ఈవిషయాన్ని అర్చకులు రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్ (ఆర్ బి ఎఫ్) దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రతినిధి సాంబశివరావు, ఇతర సభ్యులు ఆలయాన్ని సందర్శించారు. అర్చకుల తో మాట్లాడారు.11 నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదంటూ వారు కన్నీరుమున్నీరయ్యారు.అదేవిధంగా ఇదే నగరంలోని ఓ ఆలయంలో పనిచేస్తున్న అర్చకులు గరిమెళ్ళ శ్రీరామచంద్రమూర్తి 2017 జూలై నెలలో మరణించారు. ఇంతవరకు ఆయన కుటుంబానికి దేవాదాయ శాఖ నుంచి రావాల్సిన రూ 2 లక్షల పరిహారం గాని, ఆయన కుమారులకు వంశపారంపర్య అర్చకత్వం గాని ఇవ్వలేదు.

# వ్యర్థాల నుండి గుడ్డ సంచుల తయారీ అభినందనీయం
## - జీవీఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం: మనం నిత్యం విడిచిపెట్టిన వ్యర్థాల నుండి, వినియోగించని వస్తువులనుండి తిరిగి ఉపయోగకరమైన వస్తువులను తయారు చేయడం వలన వ్యర్థాలను తరలింపు భారం తగ్గడమే కాకుండా పర్యావరణానికి మేలు చేయగలమని కమిషనర్ డా.జి.సృజన తెలిపారు. శుక్రవారం విశాఖనగరానికి చెందిన జోన్-2 ఎంవిపి కాలనీ నివాసితురాలు, సామాజిక కార్యకర్త పద్మప్రియ చేస్తున్న సామాజిక సేవలను కమిషనర్ కొనియాడారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పద్మప్రియ చేస్తున్న పూర్తి కార్యక్రమాలను వివరించమన్నారు. పద్మప్రియ ఈ విధంగా వివరించారు. స్వచ్ఛభారత్ స్ఫూర్తితో స్వచ్ఛ సర్వేక్షణ్ 2020లో భాగంగా ఒక గృహిణిగా, సామాజిక బాధ్యతగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలికి వాటికి ప్రత్యామ్నాయ వస్తువులను తయారుచేసి వినియోగించేలా కొందరికైనా అవగాహన కల్పించగలననే సదుద్దేశంతో ముందుగా ప్లాస్టిక్ క్యారీబ్యాగుల వాడకానికి ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను వాడాలనే నినాదంతో ప్రతి దేవాలయంలో దైవ విగ్రహాలకు భక్తులు బహుకరించిన వస్త్రాలను ముందుగా 10 దేవాలయాల నిర్వాహకుల నుండి సేకరిస్తున్నారు. అలా సేకరించిన వస్త్రాలను పోగుచేసి ట్రైబల్ ఏరియాలో ఇద్దరు దర్జీలకు, రెండు కుట్టు మిషన్‌లను తన స్వంత ఖర్చుతో ఏర్పాటు చేసి అందించానన్నారు. ఆ వస్త్రాలను దర్జీల ద్వారా వినూత్నంగా మంచి డిజైన్‌లతో గుడ్డ సంచులను కుట్టించి. అదే దేవాలయాలలో వచ్చే భక్తులకు ప్లాస్టిక్ సంచులకు బదులుగా ఈ గుడ్డ సంచులను ఉపయోగించాలని ఉచితంగా ఇస్తూ వారిలో అవగాహన కల్పిస్తున్నారు. గుడ్డ సంచులు తీసుకున్న భక్తులు ఇది చాలా మంచి కార్యక్రమమని ఇకపై గుడ్డ సంచులనే వినియోగిస్తామని, పలువురు తనని ప్రోత్సహిం చడం చాలా సంతోషకరంగా ఉందని పద్మప్రియ కమిషనర్‌కు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పద్మప్రియ సామాజిక బాధ్యతతో చేస్తున్న వినూత్నమైన అవగాహన కార్యక్రమాలు ప్రశంసనీయమని, ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని, పర్యావరణ సమతుల్యతకు సహకరించడం గొప్ప వ్యక్తిత్వమని కమిషనర్ పద్మప్రియను అభినందించారు. ఇటువంటి సామాజిక కార్యక్రమాలు ప్రతిఒక్కరు చేపడితే విశాఖనగరం మరింత అభివృద్ధి చెందుతూ, పర్యావరణహితంగా, సుందరనగరంగా, ఇతర నగరాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుందన్నారు. ముఖ్యంగా నదులు, సముద్రాలలో ప్లాస్టిక్ ఎక్కువగా కలుషితమవుతుందని, జలరాశులు, మూగజీవులు, పక్షులు ప్రాణాలు కోల్పోతున్నాయని జలపర్యావరణాన్ని, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పద్మప్రియ చేస్తున్నట్లుగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలకు స్వస్తిపలికి ప్రత్యామ్నాయంగా వినూత్న పద్ధతిలో "వేస్ట్ టు బెస్ట్" అనే నినాదంతో మరిన్ని ఆదునిక పద్దతులతో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని ప్రజలకు కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎంఓహెచ్ డా.కె.ఎస్.ఎల్.జి శాస్త్రి, ఎపియుఐఎమ్ఎల్ ప్రతినిధి సిద్దార్థ తదితరులు పాల్గోన్నారు.

# అన్ని ప్రాంతాల అభివృద్ధే సీఎం జగన్ సంకల్పం
## మంత్రి అవంతి శ్రీనివాస్, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



అమరావతి: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమాన అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజధానుల ప్రతిపాదన చేశారని రాష్ట్ర పర్యాటక మంత్రి అవంతి శ్రీనివాస్, విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లు అన్నారు. శుక్రవారం విశాఖలో క్రెడాయ్ ప్రాపర్టీ షో ని ప్రారంభించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో సీఎం వైఎస్ జగన్ చేసిన ప్రకటనతో ఉత్తరాంధ్ర వాసులతో పాటు రాష్ట్ర ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ తో విశాఖ మరింత అభివృద్ధి చెందుతుందని...మూడు రాజధానులతో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ ఒక్కటే అభివృద్ధి చెందిందని...అందుకే రాష్ట్ర విభజనకు కారణమైందన్నారు. సీఎం నిర్ణయంతో అభివృద్ధి ఫలాలు అన్ని ప్రాంతాలకు సమాన స్థాయిలో అందుతాయన్నారు. మూడు రాజధానుల వల్ల ఎటువంటి సమస్యలు రావని...కావాలనే ప్రతిపక్షం ప్రతీ విషయాన్ని రాజకీయం చేయాలని చూస్తోందని విమర్శించారు.

**వలసలు ఆగిపోతాయి..**

విశాఖలో ఎగ్జిక్యూటివ్ రాజధాని ఏర్పాటుతో రియల్ ఎస్టేట్ రంగంతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని విశాఖ క్రెడాయ్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో మూడు రాజధానులు మంచి ఆలోచన అని...సీఎం వైఎస్ జగన్ ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని క్రెడాయ్ ప్రతినిధులు అన్నారు. విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ వల్ల వెనుకుబాటుతనానికి గురైన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వలసలు ఆగిపోతాయని క్రెడాయ్ ప్రతినిధులు పేర్కొన్నారు.

కాకినాడ: నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగపు సిబ్బంది అయిన ఎన్.కళ్యాణరావు ది.13-12-19 నుండి 15-12-19 లలో పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలో స్థానిక ఎస్.ఎం.ఎస్.సంస్కృత ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన 5వ ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటిలలో పాల్గొని సదరు పోటిలలో ద్వితీయ ముగా గెలుపొంది సదరు ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్

### ఘనంగా అంతర జిల్లాల సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

అసోషియేషన్ ద్వారా సర్టిఫికెట్ మరియు కప్పును నగరపాలక సంస్థ కమీషనర్ కె.రమేష్ వారి చాంబర్ నందు కలసి వారి ద్వారా ప్రశంసలు అందుకొన్నారు.ఈ సందర్భంగా కమీషనర్ గారు అభినందిస్తూ నగరపాలక సంస్థకు మరింత మంచి పేరు తిసుకురావలసినదిగా ఆకాక్షించారు.

# జీసస్ ప్రపంచానికి ప్రేమను పంచారు
## పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం: జీసస్ క్రీస్తు ప్రపంచానికి ప్రేమను పంచారని, తనని హింసించిన వారిని కూడా ఏసు క్షమించారని యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం వుడా చిల్డ్రన్స్ ఎరీనా లో మైనారిటీ సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన క్రిస్మస్ సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులందరూ ప్రేమ స్వరూపులని కొనియాడారు. క్రైస్తవులందరూ ప్రతీరోజూ రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గూర్చి ప్రార్థన చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ప్రఖ్యాత బిల్ గేట్స్, ఫేస్బుక్ అధినేత, మరి కొంతమంది ధనవంతులు క్రీస్తు బోధనలతో తమ సంపాదనలో ని 80% సమాజ సేవకు ఖర్చు పెడుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టరు వినయ్ చంద్ మాట్లాడుతూ నిస్వార్థ సేవలు చేస్తూ అందరికీ విద్య వైద్యం అందించే క్రైస్తవ పాఠశాలలోనే తాను చదువుకున్నానని చెప్పారు. ప్రజా సేవ చేసేందుకు ఆత్మశుద్ధి ఉండాలని అది ఉండబట్టే ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందుబాటు లోనికి తీసుకు వచ్చారని చెప్పారు. ప్రభుత్వం క్రైస్తవులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను గూర్చి ఆయన వివరించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డా. అర్జున్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో అంతకుముందు రెవరెండ్ బిల్లీ గ్రాహం బైబిల్ వాక్యము చదువుగా, పి జే స్టీఫెన్ పాల్ క్రీస్తును జననం గూర్చి ఉపన్యసించారు. గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి డీఎస్పీ ప్రేమ్ బాబు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షాక్ పార్టీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాస్త్రి ఇతరులు పాల్గొన్నారు.

# ఆ భూములు రైతులకు ఇవ్వడమే సముచితం



నెల్లూరు : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో వేలాది కటుంబాలు సంతోషిస్తున్నాయని వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ.. ఈ సారి శాసనసభ సమావేశాలు ఫలప్రదమయ్యాయన్నారు. సమావేశాల్లో 16 చట్టాలను ప్రభుత్వం తీసుకుని రావడమే కాకుండా వాటిపై పూర్తి స్థాయిలో చర్చ జరగడం హర్షనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్లను విభజించడం వల్ల వారికి మరింత ప్రయోజనం కలగనుందన్నారు. చంద్రబాబు రాజధానికి 40 వేల ఎకరాలు సేకరించి.. ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు.

కేవలం ఒక వర్గం ప్రయోజనాలను కాపాడేందుకే ప్రయత్నించారని మండిపడ్డారు. రైతుల భూములను బలవంతంగా లాక్కొని, టీడీపీ నేతలకు అప్పగించారని ఆరోపించారు. రైతులకు చెందిన అసైన్‌మెంట్ భూములను వారికే ఇవ్వడం సముచితమన్నారు. దిశ చట్టాన్ని ఇతర రాష్ట్రాలు కూడా పరిశీలిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంపై అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ముఖ్యమంత్రిపై చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలు ఆయన సంస్కారానికి నిదర్శనమని అమరావతిలో టీడీపీ నేతలు ఇన్ సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడ్డారని విమర్శించారు. చంద్రబాబు హయాంలో అన్నీ తాత్కాలిక భవనాలు కట్టారని, ప్రజలు కూడా ఆయనను తాత్కాలిక ముఖ్యమంత్రిగా భావించి గత ఎన్నికల్లో తొలగించారని దుయ్యబట్టారు.

# విద్యార్థులకు నాసా కిట్స్



అమలాపురం: అంతర్జాతీయ స్థాయిలో అమెరికాలోని నాసాస్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ విభాగంలో ప్రాజెక్టు తయారు చేస్తున్న విద్యార్థులకు శ్రీ చైతన్య మేనేజ్ మెంట్ తయారు చేసిన నాసా కిట్స్‌ను ముఖ్యఅతిథి ఎస్‌కెబిఆర్ బిఇడి ఫిజిక్స్ అధ్యాపకులు పి.శ్రీనివాస్ చేతులుమీదుగా విద్యార్థులుకు శుక్రవారం అందజేసారు. ఈ సందర్భంగా స్థానిక అబ్బిరెడ్డివారి వీధిలో శ్రీ చైతన్య స్కూలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాజెక్టును మనం ఎందుకు చెయ్యాలో దాని యొక్క సాంకేతిక విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు, శుభాభినందనలు తెలిపారు. భవిష్యత్తులో అనేక అద్భుతాలును విధార్థులు సాధించాలని ప్రాజెక్టు విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శ్రీచైతన్య ప్రిన్సిపాలే జి సౌజన్య మాట్లాడుతూ భవిష్యత్తులో ఏదైన ఉపద్రవం వస్తే మరో గ్రహంపై నివాసం ఏర్పర్చుకోవచ్చు అనే అంశం పై ప్రయోగాలు జరుగుతున్నాయని విద్యార్థులకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ తల్లిదండ్రులు అధ్యాపక బ ృందానికి స్కూల్ డైరక్టర్లు సీమా, చరణ్, ఉభయ గోదావరి జిల్లాల ఏజీఎం వైఎన్ఎస్, స్కూల్ రీజనల్ ఇంఛార్జ్ పి.శ్రీనివాస్ అభినందనలు తెలిపారు

# పౌరసత్వ సవరణ చట్టం రద్దు చేయాలంటూ ముస్లింలు ధర్నా, మానవహారం
### సంఘీభావం తెలిపిన ఏఐసీసీ కార్యదర్శి గిడుగు రుద్రరాజు, సిపిఎం నాయకులు



అమలాపురం: పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా అమలాపురంలో ముస్లింలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. శుక్రవారం ముస్లింలు తమ నమాజు అనంతరం పట్టణంలోని జామియా మసీదు, మొల్లా ముస్తఫా మసీదు, షియా హష్న షరియా మసీదుల నుండి ముస్లీంలు పెద్ద ఎత్తున స్థానిక గడియార స్తంభం సెంటరుకు ర్యాలీగా చేరుకుని ధర్నా నిర్వహించి మానవహారంగా ఏర్పడి నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ప్రధాని మోడీకి వ్యతిరేకంగా మోడీ హటావో.. దేశ్ బచావో ... హిందూ ముస్లిం భాయి భాయి.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తమ హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి. బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసి నల్ల జెండాలతో నిరసన తెలిపారు. అనంతరం సంఘీభావం తెలిపిన ఏఐసీసీ కార్యదర్శి గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ పౌరసత్వ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని 70 ఏళ్ళుగా హిందూ ముస్లింలు సోదరులుగా కలసిమెలిసి జీవిస్తుంటే వారిని విడదీసి బీజేపి రాజకీయం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ముస్లింలను అణగ దొక్కేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్వకొలను తాతాజీ, చీకట్ల అబ్బాయి, కొత్తూరి శ్రీనివాస్, సిపిఎంపి నాయకులు వసంత కుమార్ ,కారెం వెంకటేశ్వరరావు, దొరబాబు, మౌలానా అబ్బాస్ బాఖరి, అబ్దుల్ ఖాదర్, ఎండి అజామ్, మహమ్మద్ అమీర్, షహెన్ షా, ఖాజా బాబు, మహమ్మద్ వలి, అబ్బాస్ అలీ, నిస్సార్ హుస్సేన్, ఖాన్, వలీ, షబ్బర్, ఎం. డీ.రహీమ్, మున్వర్, రజా హుస్సేన్, ఛాన్, భాషా, హమీద్ పాషా, బాబూజీ, అమీర్‌లియాఖత్, హాజీ అధిక సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు..




## లావణ్య త్రిపాఠి ఇంట్లో సోదాలు

హైదరాబాద్: సినీ నటి లావణ్య త్రిపాఠి ఇంటిపై జీఎస్టీ అధికారులు దాడులు జరిపారు. రూ. కోట్లలో సర్వీస్ ట్యాక్స్ ఎగవేశారన్న ఆరోపణల నేపథ్యంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్(డీజీజీఐ) అధికారులు జూబ్లిహిల్స్‌లోని లావణ్య త్రిపాఠి ఇంటిపై శుక్రవారం దాడులు నిర్వహించారు. విషయం తెలుసుకున్న లావణ్య సినిమా షుటింగ్‌ను రద్దు చేసుకుని ఇంటికి చేరుకున్నారు. ఇంకా సోదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. లావణ్య త్రిపాఠి ఇంటితో పాటు నగరంలోని మొత్తం 23 ప్రాంతాల్లో డీజీజీఐ టీమ్స్ దాడులు జరిపారు. చిట్‌ఫండ్ కంపెనీలు, కోల్డ్ స్టోరేజీ యూనిట్లు, సాఫ్ట్ వేర్ కంపెనీలు, కన్‌స్ట్రక్షన్ కంపెనీలతో పాటు ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీలు వంటి ఆఫీసుల్లో ఉదయం నుంచి డీజీజీఐ బృందాలు సోదాలు నిర్వహిస్తున్నాయి.

# విశాఖ విమానాశ్రయంలో విజయసాయిరెడ్డికి ఘనస్వాగతం

నగరంలో నేడు జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలలో పాల్గొనేందకు విశాఖపట్నం విచ్చేసిన రాజ్యసభ సభ్యుడు వి. విజయ సాయిరెడ్డికి విశాఖ విమానాశ్రయంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. స్వాగతం పలికిన వారిలో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్, ఉత్తర నియోజకవర్గ నాయకులు కట్టుమూరి సతీష్, నీలి రవి తదితరులు పాల్గొన్నారు.



































Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ĸ Phone : 2564353, Fax : 0891-2569004 ĸ e-mail: vijayabhanudaily@gmail.com